


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05    సంచిక : 339    పేజీలు : 08, వెల రూ. 5రూ/    మంగళవారం - 13 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


### భారీగా తగ్గిన
## బంగారం ధర



- హైదరాబాద్‌లో 10 గ్రాములపై రూ. 3,400 మేర పతనం
- అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడమే ప్రధాన కారణం
- అంతర్జాతీయ పరిణామాలు, లాభాల స్వీకరణ ప్రభావం చూపిన వైనం

ఢిల్లీ : గత కొంతకాలంగా అంతర్జాతీయ భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో పరుగులు పెట్టిన బంగారం ధరకు అడ్డుకట్ట పడింది. ముఖ్యంగా అమెరికా, చైనాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు

### భారత్ పాక్ ఉద్రిక్తతల వేళ,,,,
# జాతినుద్దేశించి ప్రసంగించనున్న ప్రధాని మోదీ

- ఆపరేషన్ సిందూర్ గురించి కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు దేశ ప్రజలకు వివరాలు వెల్లడిస్తోంది.
- జాతినుద్దేశించి ప్రసంగించనున్నారని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి.
- భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన వేళ రెండు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు
- భారత్ తరపున డీజీఎంఓ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్.. పాక్ తరపున డీజీఎంవో మేజర్ జనరల్ కాశిఫ్ చౌదరి పాల్గొననున్నట్లు తెలుస్తోంది.
- పీవోకే అంశం, కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపుపై రెండు దేశాల డీజీఎంఓలు చర్చించనున్నట్లు తెలుస్తోంది.



వివరాలు 2లో..

ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ గురించి కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు దేశ ప్రజలకు వివరాలు వెల్లడిస్తోంది. రక్షణ శాఖ, విదేశాంగ శాఖలు, త్రివిధ దళాలు రోజూ మీడియా సమావేశం నిర్వహించి వివరిస్తున్నారు. అయితే భారత్, పాకిస్తాన్ ఉద్రిక్తతలు.. దాడులకు సంబంధించి పాక్ మీడియాతోపాటు సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే అందులోని నిజానిజాలను ఏ రోజుకారోజు అధికారులు క్లారిటీ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే రాత్రి 8 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. జాతినుద్దేశించి ప్రసంగించనున్నారని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీంతో అసలు ప్రధాని మోదీ ఏ విషయంపై మాట్లాడనున్నారనే ఉత్కంఠ దేశ ప్రజల్లో నెలకొంది. భారత్, పాక్ ఉద్రిక్తతల తర్వాత తొలిసారి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. భారత్ పాక్ ఉద్రిక్తతలపై ఏదైనా ప్రకటన చేస్తారా..

### మీ శ్రమ, కష్టం తెలుసు'
### నర్సుల సేవలను అభినందించిన పవన్ కళ్యాణ్



- అంతర్జాతీయ నర్సుల దినోత్సవం - స్టాఫ్ నర్సులతో పవన్?కల్యాణ్? సమావేశం
- రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరని వ్యాఖ్య
- కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం.

### భారత్-పాక్ మధ్య
# ట్రంప్ మధ్యవర్తిత్వమా?

- ఇది సిమ్లా ఒప్పందానికి విరుద్ధమని వెల్లడి
- కాల్పుల విరమణను ట్రంప్ ప్రకటించడం సరైన చర్య కాదన్న ఎన్సీపీ అధినేత
- రెండు దేశాలు తమ సమస్యలను మూడో పక్షం మధ్యవర్తిత్వం లేకుండా పరిష్కరించుకోవాలి.
- "పాకిస్థాన్ నాటి అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో, భారత నాటి ప్రధాని ఇందిరా గాంధీ మధ్య సిమ్లా ఒప్పందం కుదిరింది.



2లో

భారత్, పాకిస్థాన్ మధ్య వివాదాల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం నెరపడాన్ని తాను ఎంతమాత్రం ఆమోదించడం లేదని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ చంద్ర పవార్ వర్గం) అధ్యక్షుడు, కేంద్ర మాజీ రక్షణ మంత్రి శరద్ పవార్ స్పష్టం చేశారు. సిమ్లా ఒప్పందం ప్రకారం, ఇరు దేశాల మధ్య వివాదాల్లో మూడో పక్షం జోక్యానికి తావులేదని ఆయన ఉద్ఘాటించారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, "పాకిస్థాన్ నాటి అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో, భారత నాటి ప్రధాని ఇందిరా గాంధీ మధ్య సిమ్లా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మూడో పక్షం జోక్యాన్ని స్పష్టంగా తిరస్కరించింది. ఒప్పందం ప్రకారం, రెండు దేశాలు తమ సమస్యలను మూడో పక్షం మధ్యవర్తిత్వం లేకుండా పరిష్కరించుకోవాలి. అలాంటప్పుడు ఇతరులు ఎందుకు తలదూర్చాలి?" అని పవార్ ప్రశ్నించారు. అమెరికా అధ్యక్షుడు భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ గురించి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఏకపక్షంగా ప్రకటించడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. "ఒక అమెరికన్ నేత బహిరంగంగా ముందుకు వచ్చి ఇలాంటి ప్రకటన చేయడం ఇదే ప్రథమం. ఇది సరైన పద్ధతి కాదు" అని పవార్ అన్నారు. 'ఆపరేషన్ సిందూర్', తదనంతర పరిణామాల నేపథ్యంలో

### బాబోయ్ ఎండలు..
### భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..



- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎండతీవ్రత పెరుగుతుందని విపత్తుల నిర్వహణ
- ఉష్ణోగ్రతలు భారీగా పెరగుతుండటం.. తీవ్ర ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు.
- రాష్ట్రంలో మోస్తారు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు.

అమరావతి : ఎండలు దారెత్తిస్తున్నాయి.. ఉష్ణోగ్రతలు భారీగా పెరగుతుండటం.. తీవ్ర ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు.

### ఉద్రిక్తతలు తగ్గించడం,
### అపార్థాలు నివారించడం ప్రధాన లక్ష్యం



- భారత్-పాకిస్థాన్ నాయకులు, సైనిక ఉన్నతాధికారుల మధ్య ప్రత్యక్ష సంభాషణల వ్యవస్థ
- 1971 యుద్ధం తర్వాత ఢిల్లీ-ఇస్లామాబాద్ మధ్య హాట్‌లైన్ ఏర్పాటు
- భారత్ తరపున డీజీఎంఓ స్థాయి అధికారులు వినియోగం
- సురక్షిత మార్గాల ద్వారా నిరంతర పర్యవేక్షణలో సంభాషణలు

రెండు దేశాల మధ్య దౌత్య, సైనికపరమైన ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు లేదా సరిహద్దుల్లో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు,

### హైదరాబాద్‌లో
## భారీగా డ్రగ్స్ పట్టివేత..



- హైదరాబాద్‌లో సోమవారం నాడు పోలీసులు తనిఖీలు చేశారు.
- ఈ తనిఖీల్లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు.
- నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు.
- ఈ విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి.

హైదరాబాద్: హైదరాబాద్ అడ్డాగా మరోసారి భారీ డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. డ్రగ్స్‌పై తెలంగాణ పోలీసులు

### హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి..
## మన విజయాలను ప్రపంచానికి చాటి చెప్పండి

- సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక ని ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం
- దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు.
- ఉద్యోగులు, యాజమాన్యానికి ఆయన శుభాభినందనలు తెలిపారు.
- తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం




వివరాలు 2లో..

హైదరాబాద్‌ని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ కొత్త ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, యాజమాన్యానికి ఆయన శుభాభినందనలు తెలిపారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్, సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)కు హబ్‌గా మారిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వీటితో పాటు -రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక ని ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణం అన్నారు.

**ఉద్యోగాల కల్పన, సంక్షేమం, అభివృద్ధి..**

మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి దిగ్గజాలు హైదరాబాద్‌లోని తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే%ా%. పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు,

### రామప్ప దగ్గర ఓపెన్ కాస్ట్ గనులను ఒప్పుకోం..
## తేల్చిచెప్పిన ఎమ్మెల్సీ కవిత



- రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ ఓపెన్ కాస్ట్ మైన్ పేరుతో బొగ్గు తవ్వకాలకు ప్రయత్నిస్తున్నారని
- ములుగు నియోజకవర్గంలో రైతులు, ప్రజలు చనిపోతున్నా మంత్రి సీతక్క పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.
- అంత ప్రాధాన్యం ఉన్న సీతక్క నియోజకవర్గ ప్రజలకు ఏ ఒక్క కొత్త పథకాన్ని కూడా అందించలేకపోయారని

హైదరాబాద్ :ప్రపంచ చారిత్రక వారసత్వ సంపద అయిన రామప్ప దేవాలయం సమీపంలో ఓపెన్ కాస్ట్ గనులను ఏర్పాటు చేస్తామంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. సోమవారం రామప్ప రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న

# భారీగా తగ్గిన బంగారం ధర

తాత్కాలికంగా చల్లారడంతో పసిడి ధర గణనీయంగా తగ్గింది. దీంతో బంగారం కొనుగోలుదారులకు కొంత ఊరట లభించినట్లయింది. శనివారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ. 99,950 వద్ద ముగియగా, ఈరోజు సాయంత్రం 6 గంటల సమయానికి ఏకంగా రూ. 3,400 తగ్గి రూ. 96,125 వద్ద ట్రేడ్ అయింది. ఇదే సమయంలో దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల పసిడి ధర రూ. 96,550కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ఔన్సు బంగారం ధర ఇటీవల 3,400 డాలర్ల పై స్థాయిల నుంచి 3,218 డాలర్లకు దిగివచ్చింది. వెండి ధర కూడా స్వల్పంగా తగ్గింది. కిలో వెండి ధర రూ. 200 తగ్గి రూ. 99,700 వద్ద కొనసాగుతోంది.

అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

బంగారం ధర తగ్గడానికి ప్రధాన కారణంగా అమెరికా-చైనా మధ్య వాణిజ్య సుంకాల విషయంలో కుదిరిన తాత్కాలిక ఒప్పందం అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరు దేశాలు 90 రోజుల పాటు కొత్తగా టారిఫ్‌లు విధించకూడదని నిర్ణయించుకున్నాయి. అమెరికా తన సుంకాలను 145 శాతం నుంచి 30 శాతానికి తగ్గించడానికి, అలాగే చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధించడానికి అంగీకరించినట్లు వచ్చిన వార్తలు మార్కెట్‌పై ప్రభావం చూపాయి. దీనికి తోడు రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల్లో పురోగతి కనిపించడం, భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం వంటి అంశాలు కూడా ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలను తగ్గించాయని నిపుణులు చెబుతున్నారు. ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో, సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారంలో భారీగా ఇన్వెస్ట్ చేసిన వారు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారని, ఫలితంగా ధరలు తగ్గాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డాలర్ ఇండెక్స్ తిరిగి పుంజుకుని 101.76 స్థాయికి చేరడం కూడా పసిడి ధరల తగ్గుదలకు మరో కారణంగా పేర్కొంటున్నారు.

# హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి.. మన విజయాలను ప్రపంచానికి చాటి చెప్పండి

తెలంగాణ నెంబర్ వన్..

2025లో దావోస్ పర్యటనలో రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి తెలంగాణ నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. పోలీసింగ్, శాంతిభద్రతలు, ద్రవ్యోల్బణ నిర్వహణ, ఉద్యోగ సృష్టి, పన్ను వసూళ్లలోనూ తెలంగాణ నంబర్ వన్ గా ఉందని సీఎం రేవంత్ తెలిపారు.

## మొదటి రాష్ట్రంగా తెలంగాణ..

హైదరాబాద్ ట్రాఫిక్ ఫోర్స్‌లో ట్రాన్స్‌జెండర్ స్వచ్ఛంద సేవకులను నియమించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సీఎం రేవంత్ అన్నారు. 66 లక్షల మహిళలకు స్వయం సహాయక బృందాల ద్వారా సాధికారత, రాజీవ్ యువ వికాసం ద్వారా యువత వ్యాపారాలు, స్వయం ఉపాధికి అవసరమైన నిధులు ప్రభుత్వం అందిస్తోందన్నారు. డ్రై పోర్టు నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ సముద్ర ఓడరేవుతో అనుసంధానం, ఫ్యూచర్ సిటీలో నగరం, యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందన్నారు.

## ప్రపంచ స్థాయి పోటీలు నిర్వహిస్తాం..

ప్రపంచంలోనే గొప్ప ఈవెంట్లలో ఒకటైన మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇలాంటి ప్రపంచ ఈవెంట్‌ల రాష్ట్రంలో నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని చెప్పారు. తెలంగాణ రైజింగ్ కార్యాచరణ ద్వారా ఆర్థికాభివృద్ధి,పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం సమతుల్యంగా సాగుతోందన్నారు. రాష్ట్రం వన్ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో, హైదరాబాద్‌ను అత్యద్భుత నగరంగా మార్చడంలో అందరి సహకారం కావాలని మన విజయాలను ప్రపంచానికి చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు.

# మీ శ్రమ, కష్టం తెలుసు' నర్సుల సేవలను అభినందించిన పవన్ కల్యాణ్

అమరావతి : వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకు వస్తున్నారని పేర్కొన్నారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యంతో పాటు సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశం అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకు వచ్చింది. మిమ్మల్ని కలసి, మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తాను" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# భారత్-పాక్ మధ్య ట్రంప్ మధ్యవర్తిత్వమా?

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలన్న డిమాండ్ పై స్పందిస్తూ, "పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంపై మాకేమీ అభ్యంతరం లేదు. కానీ, ఈ తరుణంలో ప్రభుత్వం ఎంత వరకు సమాచారం బహిర్గతం చేస్తుందో చెప్పలేం. రక్షణకు సంబంధించిన అనేక కీలక వివరాలను పంచుకోలేరు, కాబట్టి వాటిని గోప్యంగా ఉంచాల్సి ఉంటుంది. ఒకవేళ సమావేశం ఏర్పాటు చేయాలనుకుంటే చేయవచ్చు. దానికి బదులుగా, అఖిలపక్ష నేతల సమావేశం ఏర్పాటు చేసి, సమాచారం పంచుకోవాలి. ప్రస్తుత పరిస్థితి (కాల్పుల విరమణ అనంతరం), భారత్ తీసుకున్న చర్యల గురించి వివరించడానికి రక్షణ శాఖ అధికారులను ఆహ్వానించాలి" అని పవార్ అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాత్రి 8 గంటలకు జాతినుద్దేశించి ప్రసంగించనున్న విషయాన్ని విలేకరులకు గుర్తుచేస్తూ, "మీరు (పత్రికలు, మీడియా ప్రతినిధులు) వినండి, నేను కూడా వింటాను, ఆ తర్వాత మనం మాట్లాడుకుందాం. అయితే, అమెరికా జోక్యం గురించిన సమాచారం మాత్రం ఇవ్వాలి" అని పవార్ పేర్కొన్నారు. కాల్పుల విరమణ ప్రకటన వెలువడిన అనంతరం తన స్పందనను తెలియజేస్తూ, భారత్ ఎన్నడూ ఉగ్రవాదాన్ని సమర్థించలేదని పవార్ పునరుద్ఘాటించారు. "ఆపరేషన్ సిందూర్ ద్వారా, భారత్ ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే కఠినమైన, కచ్చితమైన చర్యలు తీసుకుంది. పాకిస్థాన్ సైనిక స్థావరాలపై గానీ, పౌరులపై గానీ దాడి చేయాలనే ఉద్దేశం లేదు. దేశ భద్రతకు ఈ సైనిక చర్య తప్పనిసరి అయింది" అని పవార్ వివరించారు. "పాకిస్థాన్ నుంచి నిరంతరంగా ఎదురవుతున్న కవ్వింపులకు సంయమనంతో, నిర్ణయాత్మకంగా స్పందించాల్సిన బాధ్యత భారత్‌పై ఉంది. ప్రపంచ శాంతి స్ఫూర్తితో భారత్ ఆ పని చేసింది. భారత్ ఎల్లప్పుడూ శాంతి, చర్చలకు మద్దతునిస్తుంది. ఆ దిశగా ఏవైనా సానుకూల పరిణామాలు చోటుచేసుకుంటే స్వాగతించదగినవే" అని పవార్ తెలిపారు. "అయితే, ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవడం అంతర్జాతీయ సమాజం సమష్టి బాధ్యత కూడా. శాంతి దిశగా వేసే ప్రతి అడుగు ఉగ్రవాదంపై సామూహిక పోరాట బలాన్ని ఇనుమడింపజేస్తుంది" అని ఆయన జోడించారు.

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత..

ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా నిందితులు వేర్వేరు దారుల్లో తరలిస్తునే ఉన్నారు. తాజాగా ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఇవాళ(సోమవారం) మీడియాకు ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు. ఉప్పల్‌లో 106 కిలోల గంజాయి సీజ్ చేసుకున్నామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. ఉప్పల్ హెచ్‌సీఎల్ ప్రాంతంలో ఒక గోదాంలో నిందితులు గంజాయి నిల్వ చేశారని చెప్పారు. పక్కా సమాచారంతో గంజాయి సీజ్ చేశామని.. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. 106 కేజీల గంజాయిని 56 ప్యాకెట్‌లలో నిందితులు ప్యాక్ చేశారని అన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.53 లక్షలు ఉంటుందని తెలిపారు. ఒక్కో ప్యాకెట్‌లో రెండు కేజీల గంజాయిని నింపారని చెప్పారు. ఈ కేసులో కట్ల వివేక్ రెడ్డి, మధు కిరణ్‌లను అరెస్టు చేశామని అన్నారు. వివేక్‌రెడ్డి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి చెప్పారు. ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారం మేరకు మల్కాన్‌గిరి ప్రాంతానికి చెందిన రాంబాబును ప్రధాన నిందితుడిగా గుర్తించామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. రాంబాబు పరారీలో ఉన్నాడని.. అతని కోసం గాలిస్తున్నామని చెప్పారు. రాంబాబు మల్కాన్‌గిరి నుంచి నిందితులకు గంజాయి పంపుతారని తెలిపారు. కట్ల వివేక్‌రెడ్డి, మధు కిరణ్ ఈ గంజాయిని హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు చేర వేస్తారని చెప్పుకొచ్చారు. తాను పంపిన గంజాయి స్టాక్‌ను క్లియర్ చేసినందుకుగాను రాంబాబు ఇద్దరు నిందితులకు రూ.50 వేలు ఇస్తాడని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. రాంబాబును ఇంకా అదుపులోకి తీసుకోలేదని.. వివేక్‌పై ఆల్రెడీ రెండు కేసులు ఉన్నాయని.. రాంబాబుపై భద్రాచలంలో రెండు కేసులు ఉన్నాయని వివరించారు. మల్కాన్‌గిరి అటవి ప్రాంతంలో గంజాయిని ప్రత్యేకంగా ప్యాక్ చేస్తారని తెలిపారు. మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు వివిధ మార్గాల్లో గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్నారని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు.

# భారత్ పాక్ ఉద్రిక్తతల వేళ,,,, జాతినుద్దేశించి ప్రసంగించనున్న ప్రధాని మోదీ

లేదా ఆపరేషన్ సిందూర్ గురించి ఏమైనా చెప్తారా.. అవన్నీ కాదంటే పాకిస్తాన్‌పై తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై వివరాలు ఏమైనా చెప్తారా అనేది ఇప్పుడు దేశ ప్రజలను ఉత్కంఠకు గురి చేస్తోంది. భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన వేళ రెండు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ఈనెల 10వ తేదీన మొదట అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలపగా.. ఆ తర్వాత ఇరు దేశాలూ వాటిని ధృవీకరించాయి. ఈ క్రమంలోనే ఇవాళ భారత్, పాక్ డీజీఎంవోలు హాట్‌లైన్‌లో చర్చలు జరపనున్నారు. ఇందులో భారత్ తరపున డీజీఎంఓ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్.. పాక్ తరపున డీజీఎంవో మేజర్ జనరల్ కాశిఫ్ చౌదరి పాల్గొననున్నట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణ అంగీకారం తర్వాత జరిగిన పరిణామాలు, పీవోకే అంశం, కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపుపై రెండు దేశాల డీజీఎంఓలు చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## ఉద్రిక్తతలు తగ్గించడం,

# అపార్థాలు నివారించడం ప్రధాన లక్ష్యం

మొదటి పేజి తరువాయి




ఇరు దేశాల నాయకులు లేదా సైనిక ఉన్నతాధికారులు నేరుగా మాట్లాడుకునేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ అందుబాటులో ఉంది. దీనినే 'హాట్‌లైన్'గా వ్యవహరిస్తారు. ముఖ్యంగా ఢిల్లీ-ఇస్లామాబాద్ (భారత్-పాకిస్థాన్) మధ్య ఉన్న హాట్‌లైన్, ఇరు దేశాల మధ్య అత్యవసర సమయాల్లో ప్రత్యక్ష సంభాషణలకు వీలు కల్పిస్తుంది. ఇవాళ ఇరు దేశాల డీజీఎంఓలు ఈ హాట్‌లైన్ ద్వారానే చర్చలు జరిపారు. అందుబాటులో ఉన్న నివేదికల ప్రకారం, 1971లో భారత్-పాక్ యుద్ధం ముగిసిన తర్వాత ఈ హాట్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ మార్గం ద్వారా ఢిల్లీలోని సెక్రటేరియట్ భవనం ద్వారా ఇస్లామాబాద్‌లోని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) అనుసంధానమై ఉంటుంది. అయితే, ఇరు దేశాల అగ్ర నాయకత్వం కంటే ఎక్కువగా సైనిక ఉన్నతాధికారులు, ప్రత్యేకించి డీజీఎంఓలు దీనిని ఉపయోగించే సందర్భాలు ఉన్నాయి, అయినప్పటికీ దీని వినియోగం చాలా అరుదుగా జరుగుతుందని తెలుస్తోంది.

సైనిక హాట్‌లైన్‌ల ప్రాముఖ్యత

సాధారణంగా, రెండు దేశాల సైనిక దళాలు లేదా రక్షణ శాఖల మధ్య సురక్షితమైన, ప్రత్యక్ష సంభాషణల కోసం సైనిక హాట్‌లైన్‌లను ఏర్పాటు చేస్తారు. సరిహద్దు ప్రాంతాలు, గగనతలం వంటి సున్నితమైన ప్రదేశాలలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, ప్రతిష్టంభనలను నివారించడానికి, అపార్థాలను తొలగించడానికి ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది. ముఖ్యంగా కాల్పుల విరమణ ఉల్లంఘనలు జరిగినప్పుడు, పొరపాటున పౌరులు లేదా సైనికులు సరిహద్దు దాటినప్పుడు, అనుకోని సైనిక కదలికలు చోటుచేసుకున్నప్పుడు తక్షణమే సంప్రదించుకునేందుకు ఇది వీలు కల్పిస్తుంది. ఈ హాట్‌లైన్ ద్వారా జరిగే సంభాషణలలో సాధారణంగా సీనియర్ సైనిక అధికారులు పాల్గొంటారు. భారత్ విషయానికొస్తే, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయి అధికారి ఈ బాధ్యతలను నిర్వహిస్తారు. ఈ సంభాషణలు అత్యంత సురక్షితమైన కమ్యూనికేషన్ లైన్ల ద్వారా జరుగుతాయి మరియు వీటిని నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. కాల్పుల విరమణ ఉల్లంఘనలను పరిష్కరించడం, ఉద్రిక్తతలను తగ్గించడం, ఇరుపక్షాల మధ్య విశ్వాసాన్ని పెంపొందించే చర్యలు చేపట్టడం, పౌరులకు సంబంధించిన విషయాల్లో సమన్వయం చేసుకోవడం వంటివి హాట్‌లైన్ సంభాషణల ముఖ్య ఉద్దేశ్యాలుగా ఉన్నాయి. గత చరిత్రను పరిశీలిస్తే, అనేక కీలక సందర్భాల్లో ఈ హాట్‌లైన్ ద్వారా ఇరు దేశాల డీజీఎంవోలు చర్చలు జరిపారు. 1991లో ఇరు దేశాల సైన్యాల మధ్య విశ్వాసాన్ని పెంపొందించే చర్యల రూపకల్పనలో భాగంగా ఈ హాట్‌లైన్‌ను ఉపయోగించారు. 1997లో వాణిజ్య సంబంధిత అంశాలపై ఇరు దేశాలు పరస్పరం సమాచారం ఇచ్చిపుచ్చుకునేందుకు దీని ద్వారా సంప్రదింపులు జరిపారు 1998లో భారత్ (పోఖ్రాన్-పాకిస్థాన్ (చాగై- అణు పరీక్షలు నిర్వహించినప్పుడు, తదనంతర పరిణామాలపై విస్తృతంగా చర్చించేందుకు ఈ హాట్‌లైన్‌ను విరివిగా వాడారు. 1999 కార్గిల్ యుద్ధ సమయంలో, ఆ తర్వాత ఉద్రిక్తతలను తగ్గించడానికి, సైనిక స్థానాలను ప్రకటించడానికి ఈ హాట్‌లైన్ ద్వారానే చర్చలు జరిగాయి. 2003లో ఇరు దేశాల మధ్య కుదిరిన మొదటి కాల్పుల విరమణ ఒప్పందం అమలులో, నియంత్రణ రేఖ వెంబడి శాంతిని కాపాడటంలో హాట్‌లైన్ సంప్రదింపులు కీలక పాత్ర పోషించాయి. 2016 యూరీ దాడి అనంతరం, సరిహద్దుల్లో చేపట్టిన చర్యల గురించి సమాచారం ఇచ్చిపుచ్చుకోవడానికి డీజీఎంవో స్థాయి చర్చలు ఈ హాట్‌లైన్ ద్వారానే జరిగాయి. 2021 ఫిబ్రవరి 25న, ఇరు దేశాల డీజీఎంవోలు అన్ని కాల్పుల విరమణ ఒప్పందాలను కచ్చితంగా పాటిస్తామని సంయుక్తంగా అంగీకరించారు. ఈ అవగాహనకు రావడంలో హాట్‌లైన్ చర్చలు కీలకంగా నిలిచాయి. లి 2025 ఏప్రిల్ 30న పాకిస్థాన్ వైపు నుంచి రెచ్చగొట్టే చర్యలు లేకుండా జరిగిన కాల్పుల విరమణ ఉల్లంఘనలపై చర్చించేందుకు డీజీఎంవోలు హాట్‌లైన్‌లో సంప్రదించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ అకారణంగా కాల్పులకు పాల్పడటం, దానికి భారత్ దీటుగా బదులివ్వడంతో తలెత్తిన పరిస్థితుల నేపథ్యంలో, 2025 మే 10న కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చేందుకు హాట్‌లైన్ చర్చలు దోహదపడ్డాయి. ఇలా అనేక సంక్షోభ సమయాల్లో, ఉద్రిక్తతలను తగ్గించి, నియంత్రణ రేఖ వెంబడి కొంతమేరకైనా శాంతిని నెలకొల్పే ప్రయత్నంలో డీజీఎంవో హాట్‌లైన్ ఒక నమ్మకమైన సంప్రదింపుల మార్గంగా తన ప్రాధాన్యతను నిరూపించుకుంది.

# బాబోయ్ ఎండలు.. భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..

మొదటి పేజి తరువాయి






ఈ క్రమంలోనే.. వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎండతీవ్రత పెరుగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు. సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకానిలో 43.7 గరిష్ఠ ఉష్ణోగ్రత, 17 జిల్లాల్లో 41కు పైగా ఉష్ణోగ్రతలు రికార్డైనట్లు వెల్లడించారు. మంగళవారం (13-05-25) మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం-4, విజయనగరం-2, పార్వతీపురంమన్యం-11, కాకినాడ -3, తూర్పుగోదావరి-1 మండలాల్లో తీవ్రవడగాలులు(21), మరో 32 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. బుధవారం 22 మండలాల్లో తీవ్ర, 36 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. గురువారం రాష్ట్రంలో మోస్తారు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. మంగళవారం శ్రీకాకుళం-2, విజయనగరం-14, పార్వతీపురంమన్యం-2, అల్లూరి సీతారామరాజు-3, కాకినాడ-4, తూర్పుగోదావరి-7 మండలాల్లో వడగాలులు(32) వీచే అవకాశం ఉందన్నారు..

## వడగాలులు వీచే మండలాల వివరాల కోసం డైరెక్ట్‌గా ఈ లింకును క్లిక్ చేయండి..

సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకానిలో 43.7, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 43.5, ప్రకాశం జిల్లా జువ్విగుంటలో 43.3, ఎన్టీఆర్ జిల్లా మొగులూరులో 43.1, తూర్పుగోదావరి జిల్లా చిట్యాల 42.8, ఏలూరులో 42.6 విజయనగరం జిల్లా ధర్మవరంలో 42.5, తిరుపతి జిల్లా గూడూరు 42.3 చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. పల్నాడు 21 ప్రాంతాల్లో, ఎన్టీఆర్ 15, ప్రకాశం 12, బాపట్ల 9, గుంటూరు 8 సహా ఇతర చోట్ల కలిపి 116 ప్రాంతాల్లో 41కు పైగా ఉష్ణోగ్రతలు రికార్డైనట్లు వివరించారు. ఎండలో బయటకు వెళ్లేప్పుడు నెత్తికి టోపి పెట్టుకోండి లేదా రూమాలు కట్టుకోండి, తెలుపురంగు గల కాటన్ వస్త్రాలను ధరించండి. అదేవిధంగా మీ కళ్ళ రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించండి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని సూచించారు.

## పిడుగులతో కూడిన వర్షాలు..

మరోవైపు రేపు రాయలసీమ జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పిడుగులు, ఈదురుగాలులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు.

## రామప్ప దగ్గర ఓపెన్ కాస్ట్ గనులను ఒప్పుకోం..

# తేల్చిచెప్పిన ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజి తరువాయి

అనంతరం విలేకరులతో మాట్లాడారు. 2012లోనే రామప్ప ఆలయానికి 5 కి.మీ.ల దూరంలో ఓపెన్ కాస్ట్ మైన్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తే అప్పుడు ఉద్యమ నాయకుడుగా కేసీఆర్ ఆ ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా ఆ ప్రయత్నాలను ముందుకు సాగనివ్వలేదని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ ఓపెన్ కాస్ట్ మైన్ పేరుతో బొగ్గు తవ్వకాలకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఆలయానికి 5 కి.మీ.ల దూరంలో బ్లాస్టింగులు జరిపితే ఆలయం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప ఆలయంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో ఈ ఒక్క ప్రయత్నంతో తేలిపోతుందన్నారు. కేసీఆర్ ప్ర ప్రభుత్వంలోనే రామప్ప ఆలయానికి గుర్తింపు తెచ్చుకున్నామని గుర్తు చేశారు. అప్పుడు చిన్నపాటి పనులు పెండింగ్ లో ఉంటే ఏడాదిన్నరగా పట్టించుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం, మంత్రి సీతక్క ఇప్పుడు అందాల పోటీల కోసం పై పై మెరుగులు దిద్దుతున్నారని అన్నారు. ములుగు నియోజకవర్గంలో రైతులు, ప్రజలు చనిపోతున్నా మంత్రి సీతక్క పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే సీతక్కకు ప్రజలపై ప్రేమ ఉంటుంది తప్ప అధికారంలోకి వచ్చిన తర్వాత ఉండదా అని ప్రశ్నించారు. అకాల వర్షాలకు పంట దెబ్బతిని ఒక రైతు చనిపోయారని, ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఇదే నియోజకవర్గంలో ప్రజలు చనిపోయారని తెలిపారు. ఇంత జరుగుతున్నా మంత్రి సీతక్క ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి తర్వాత సీతక్కకు అంతటి ప్రాధాన్యత ఉంటుందని స్వయంగా సీఎం చెప్పారని గుర్తు చేశారు. అంత ప్రాధాన్యం ఉన్న సీతక్క నియోజకవర్గ ప్రజలకు ఏ ఒక్క కొత్త పథకాన్ని కూడా అందించలేకపోయారని అన్నారు. కొత్తగా ఒక్క పింఛన్ ఇవ్వలేదని, ఉన్న పింఛన్ లు పెంచలేదని, మహాలక్ష్మీ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. దేశ సరిహద్దుల్లో ఒకవైపు యుద్ధం జరుగుతుంటే మన ముఖ్యమంత్రి అందాల పోటీలకు హాజరయ్యారని.. ఈ ముఖ్యమంత్రికి, మంత్రి సీతక్కకు అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజలపై లేదన్నారు.



## నాంచారమ్మ ఆలయ నిర్మాణానికి సహకరిస్తాం

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజపురంలో ఎరుకల నాంచారమ్మ ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. రామానుజపురంలో నాంచారమ్మ జాతరకు హాజరై నాంచారమ్మ తల్లికి పూజలు చేశారు. అనంతరం ఎరుకల కులస్తులతో కలిసి కవిత సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, 800 ఏళ్ల క్రితమే ఇక్కడ నాంచారమ్మ ఆలయం ఉన్నట్టుగా గురుతులు ఉన్నాయని తెలిపారు. ఈ జాతరలో పాల్గొనడానికి హైదరాబాద్ నుంచి 6 గంటల పాటు ప్రయాణించి వచ్చానని అన్నారు. నాంచారమ్మ ఆలయ నిర్మాణంతో పాటు జాతరకు ప్రభుత్వం చేయూతనివ్వాలన్నారు. మంత్రి సీతక్క సొంత నియోజకవర్గం కాబట్టి ఆమె చొరవ చూపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎరుకల నాంచారమ్మ జాతర అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అత్యంత వెనుకబడిన ఎరుకల కులం వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ ఎరుకల ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ పథకాన్ని తీసుకువచ్చారని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం అధ్యక్షుడు లోకిని రాజు, నాయకులు కేతిని రాజశేఖర్, లోకిని సమ్మయ్య, మానపాటి రమేష్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఇస్మాయిల్ ప్రూఫ్‌లు దిద్దారు

నా తొలి కవితా సంపుటి 'మువ్వల చేతికర్ర'. ఎం.ఎ. రెండో సంవత్సరంలో ఉండగానే మాస్టారు అత్తలూరి నరసింహా రావుతో పుస్తకం వేద్దాం అంటే ఒక సంవత్సరం ఆగండి మరిన్ని మంచి కవితలతో వేద్దురు గాని అన్నారు. అలా 1987కి గాని నా కవితా సంపుటి గ్రంథ రూపంలో రాలేదు. ముందుమాటలు ఎవరితో రాయించాలనుకుంటున్నారు అని అడిగారు. అజంతా, మో, ఇస్మాయిల్, సంజీవ్ దేవ్... ఇలా పేర్లు చెప్పాను. ఆయన వేల్చేరు నారాయణరావుతో ముందుమాట, చంద్రగారితో ముఖచిత్రం వేయిద్దాం అని ప్రయత్నించారు. కానీ ఇద్దరూ దొరకలేదు. చివరికి ఇస్మాయిల్ గారు ఉత్తరం రాస్తే శీలా వీర్రాజు గారు రెండు బొమ్మలు వేసి పంపి నచ్చింది వాడుకోమన్నారు. మో ముందుమాట రాసి రెండు శీర్షికలు పెట్టి పంపారు నచ్చింది తీసుకోమని. 'ఏదారీలేదాయె నాకీ జాగాన' శీర్షిక తీసుకున్నాం. ఆంధ్రా యూనివర్సిటీ స్కాలర్స్ హాస్టల్ రూంలో అది అందుకున్న రోజున ఎన్నిసార్లు చదువుకున్నానో! ఇక ఇస్మాయిల్ ఎంతకీ ముందుమాట రాయడం లేదు. ఒకసారి విశాఖపట్నం నుండి యానాం వెళ్తూ కాకినాడలో దిగి లచ్చిరాజువారి వీధి లోని వారి ఇంటికి వెళ్ళి, 'మీ పీకల మీద కూర్చోడానికి వచ్చాను' అన్నాను. ఆయన చిరునవ్వు నవ్వి 'మీకా శ్రమ అక్కర్లేదు, నా పీకల మీద నేనే కూర్చున్నాను, అయినా పలకడంలేదు' అన్నారు. ఆ తర్వాతెప్పుడో ఇస్మాయిల్ శ్రీమతి నా కవితలు అటూ ఇటూ తిరగేసి, 'ఆ అబ్బాయి బాధపడుతున్నాడు. నాలుగు మాటలు రాసి ఇచ్చేయం'డంటే ఎట్టకేలకు ఇచ్చారు. అత్తలూరి నరసింహారావు 'సంజీవరావు-శిఖామణి' అని నా పరిచయ వ్యాసం రాసారు. నేను నా కవిత్వమూ చేసుకున్న అదృష్టం ఏమిటంటే 'మువ్వల చేతికర్ర' కవితా సంపుటికి ఇస్మాయిల్ ప్రూఫ్‌లు దిద్దడం. కాకినాడ మసీదు సెంటర్లో జిలానీ పాన్ షాప్ ఎదురు వీధిలో వరలక్ష్మి ప్రెస్‌లో పుస్తకం కంపోజ్ అవుతోంది. ప్రూఫ్ ఫారాలను మడత పెట్టి సైకిల్ క్యారేజికి పెట్టి ఇంటికి తీసుకువచ్చి చిలకలు వాలిన చెట్టు లాంటి పచ్చని సిరాతో జాగ్రత్తగా ప్రూఫ్‌లు దిద్ది, మళ్ళీ సైకిల్ మీద తీసుకెళ్ళి ప్రెస్‌లో ఇచ్చేవారాయన. ఇది నా కవిత్వం చేసుకున్న అదృష్టంగా ఇప్పటికీ భావిస్తాను. ఇక అట్టవెనక మంచి ఫోటో కావాలన్నారు. యానాం పిల్లరాయ వీధిలో పట్నాల రమణప్రసాద్ రెయిన్బో స్టూడియో ఉంది. ఆయన కాలేజీలో మాకు సూపర్ సీనియర్. స్టూడియోకి వెళ్తే రెండు మూడు ఏంగిల్స్‌లో ఫోటోలు తీసాడు. అందులో ఒకటి 'మువ్వల చేతికర్ర' వెనక అట్ట మీద వేసాం. పుస్తకం దుబాయ్‌లో ఉన్న మా పెద్దన్నయ్య కర్రి శివాజీ రావు ఆర్థిక సౌజన్యంతో అచ్చయింది. అందుకు అమ్మ లాంటి వదిన ధనలక్ష్మి అభిమానం మర్చిపోలేనిది. 'మువ్వల చేతికర్ర' జూలై 1987లో కాకినాడ శ్రీ వెంకటలక్ష్మీ ప్రింటింగ్ ప్రెస్ లోనూ, మల్టీకలర్ కవర్ పేజీ రాంషా గారి ధర్మచక్ర ప్రెస్, సామర్లకోట లోనూ అచ్చయ్యాయి. ఇక ఆవిష్కరణ సభ 18 అక్టోబర్ 1987న ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ తరపున యూనివర్సిటీ అసెంబ్లీ హాలులో జరిగింది. తెలుగు శాఖ అధ్యక్షులు డా. లకంసాని చక్రధరరావు అధ్యక్షత వహించగా, స్మైల్ ఆవిష్కరించారు. అంకితం గురువుగారు కందర్ప వెంకట నరసమ్మ, తొలి ప్రతి త్రిపుర స్వీకరించారు. కవిత్వం గురించి చందు సుబ్బారావు, బైరవయ్య, వాడ్రేవు చినవీరభద్రుడు, అత్తలూరి మాట్లాడారు. పల్లికొండ ఆపదరావు ఆహ్వానం పలకగా కోలవెన్ను మలయవాసిని ముగింపు వాక్యాలు పలికారు. మాట్లాడని అతిథులు ఇస్మాయిల్, మో లు సభకు రాలేదు. సభ రోజు ఉదయం ఒక ప్రమాదం, సాయంత్రం ఒక ప్రమాదం జరిగాయి. ఉదయం ప్రమాదం ఏమిటంటే కాకినాడ నుండి వస్తున్న మిత్రుడు పొట్నూరి ప్రభునాథ్ అనకాపల్లి వద్ద రైలు నుండి జారిపడిపోవడం. ప్రాణాపాయం తప్పింది. ఇక సాయంత్రం ప్రమాదం: స్మైల్ మంచి ఫోటోగ్రాఫర్ కదా! తన కెమెరా ఎవరికో ఇచ్చి ఆవిష్కరించి, ప్రసంగించి, ఫోటోలు తీయడానికి కిందకు వెళ్లిపోయారు. ఓ ఎన్ని క్లిక్‌లో, ఎన్ని ఫ్లాష్‌లో! సభ అయ్యాక కెమెరాలో రీల్ లోడ్ చెయ్యడం మర్చి పోయిన సంగతి తెలిసింది! 'మువ్వల చేతికర్ర' అమలాపురం సరసం అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం, ఫ్రీవర్స్ ఫ్రంట్ పురస్కారం, ఉమ్మడిశెట్టి పురస్కారం వంటివి అందుకుంది. అప్పట్లో సాహిత్య వ్యాసాలు, ఇంటర్వ్యూలలో 'మువ్వల చేతికర్ర' ప్రస్తావన లేనివి అరుదు. చేరాతల్లో మువ్వల చేతికర్ర వ్యాసానికి మంచి స్పందన వచ్చింది. ఆ రెండేళ్లు గొప్ప కవిత్వ జ్వరంతో నన్ను భుజాలు పట్టుకుని ఊపేసింది, అప్పటికీ ఇప్పటికీ నన్ను కవిత్వంలో ఐడెంటిఫై చేసి చూపుతోంది నా 'మువ్వల చేతికర్ర'.

# కొన్ని చేమంతులమ్మా!



వాన కురిసినప్పుడే గదెయ్ నువు జడేసేది' అంటుంది నామిని సుబ్రహ్మణ్యం నాయుడు కథల్లో ఒక పాత్ర మరో పాత్రతో. వాన కురిసినప్పుడు జడ వేయడం ఏమిటి? అనంటే అసలు ఆ పాత్రకు జడేసుకునే టైమే ఉండదన్నమాట. నూనె రాసుకోవడం ఇంకా పెద్దమాట. తైల సంస్కారం లేక కేశ పోషణ పట్టించుకోక చిక్కిరి బిక్కిరి జుట్టుతో బతకడమే పెద్దపనిగా ఉన్న ఆ పాత్ర మీద దయతో వాన కురిస్తే, జుట్టును పూర్తిగా తడిపితే, అప్పుడామె ఇదే అదననుకొని ఆ తడి మీద దువ్వెనతో జడను సవరించుకుంటుంది. బహుశా అప్పుడామె అద్దంలో చూసుకోవచ్చు. ఆ పెదాలకు నవ్వుంటుందని గుర్తు చేసుకోవచ్చు. చిన్నారి పిల్ల దుర్గ తనకు తానే గొప్ప బంగారు బొమ్మే! ఆ పిల్ల ఒంటి మీద ఏముందని? పట్టు వస్త్రాలా? బంగారు ఆభరణాలా? బొట్టు బిళ్లలా? జడ కుప్పెలా? ముతక వస్త్రాన్ని చుట్టుకుని బుజ్జి తమ్ముణ్ణి వెంటేసుకుని తుంగ పొదల మైదానాల్లో వనకన్యలా తిరుగుతూ ఉంటుంది. కాస్త అలంకరించుకుందామని అనుకుందేమో... పక్కింటిలో పూసలదండ దొంగిలిస్తుంది. ఆ చిన్నాచితక దండకు పెద్ద రాద్ధాంతం. చివరకు దుర్గ ఆ దండ వేసుకోనే వేసుకోదు. వానలో తడిసి జబ్బు చేసి చనిపోతుంది. ఆమెను దాచి పెట్టిన నేల మీద అందమైన గడ్డిపూలు పూసే ఉంటాయి%-% 'పథేర్ పాంచాలి' నవలలో! యానాదుల ఆడపిల్లలు మన ఆడపిల్లలకు సమానమా? యానాదులు అనేవారు మన లెక్కన మనుషులేనా? నువ్వేమనుకుంటే వాళ్లకేంటోయ్! వాళ్లకూ ఉంటాయి కలలూ కనుకొలకలూ. మూడేళ్ల చిట్టి కుమార్తెను చూసుకుని ఆ యానాది తల్లికి ఎంత మురిపెమో. చింకి పాతల్లో ఉంటేనేం... బంగారు భరిణె. వైడూర్యాల రాశి. ఒకరోజు తంగేడుపూలు తెచ్చి కూతురి చెవులకు జూకాలుగా చేస్తుంది. మరోరోజు పచ్చగన్నేరుపూల మాల వేస్తుంది. ఓయమ్మా... ఎంత బాగుందో నా బంగారు కూతురు. వీటికే ఇంత బాగుంటే బంగారు నగ వేస్తే ఇంకెంత బాగుంటుందో! పక్కనే షావుకారు ఇల్లు. అక్కడే మెడలో కంటెతో ఆడుకుంటున్న షావుకారు కూతురు. ఆ పిల్ల మెడలోని కంటె తీసి తన కూతురి మెడలో వేసి ఒక నిమిషం చూసుకుంటుంది. పాపం... యానాది తల్లి. కూతురితో సహా జైల్లో పడుతుంది. దొంగతనం చేసినందుకని జనం అనుకున్నారు. కూతురికి ముస్తాబు చేసినందుకు అని యానాది అనుకుంది. చింతాదీక్షితులు 'అభిప్రాయభేదం' కథలో. ఉన్నవి పన్నెండు రూపాయలు. చీరేమో ఇరవై రెండు రూపాయలకు తక్కువ రావడం లేదు. 'కొంచెం... కొంచెమైనా తగ్గదంటారా'.... 'ఇదేం శుక్రవారం సంత కాదు బేరాలాడ్డానికి'.... ఆ అవమానానికి తండ్రి లోలోపల నెత్తురు కక్కాడు. కూతురు భూమిని చీల్చుకు కూరుకుపోవాలనుకుంది. ఏమడిగిందని... జరీ అంచు తెల్లచీర. ఆరో ఏట నుంచి ఆశ పడుతుంటే పదహారో ఏటకు తండ్రి ఎల్లాగో పన్నెండు రూపాయలు సంపాదించి షాపుకు తీసుకెళితే మెడకు బిగ వేసుకునే రేటు. 'ఇంతుంటుందని తెలియదమ్మా'... 'పర్లేదు పోదాం పద నాన్నా'.... ఇప్పుడు కాకపోతే మరోసారి... ఇరవై రెండు రూపాయలు సంపాదించి వెళ్లి కొనుక్కోవాలి... పిచ్చిదానా... అప్పటికా చీర అరవై ఆరు రూపాయలు ఉంటుందే! రావిశాస్త్రి కథ కదూ ఇది. ఎవరి ముస్తాబులు వారికి ఉంటాయి. అందుకు పాకులాడటమూ ఉంటుంది. చక్కదనం ప్రతిజీవి ప్రాథమిక లక్షణం. చక్కదిద్దుకోవాలనుకోవడం స్వాభావికం. అయితే మనిషికి తప్ప ఇతర జాతుల అంతర్ కొలతల్లో అందమూ, అంద వికారమూ ఉండదు. చిలుకల అందం చిలుకలది. కోయిలల అందం కోయిలలది. అలాగే సిరిగల వారి అందం సిరిగల వారిదైతే సాదాసీదా గడపల్లోని ముగ్గుల, మందారాల అందం వాటిదీనూ! ఏ సింగారమూ లేకపోయినా పెరట్లో కాసిన్ని చేమంతులు పూయకపోవు. ముడిచి మెరవగలరు తళుక్కున. వారేనా? ఎర్ర ఇటుకలు తల మీద ఉన్నప్పుడు, నల్ల నీటికడవ నడుమున మోస్తున్నప్పుడు, కాలే ఇనుముపై సమ్మెట పోటు వేసే సమయాన గాజులు గలగలలాడుతున్నప్పుడు, నారు గుచ్చుతున్నప్పుడు, పిల్లలు కోరిన చెట్టుకాయను పకపకా నవ్వుతూ దోటీతో రాలుస్తున్నప్పుడు, బాబును స్కూల్లో దింపి ఆఫీసుకు వెళ్లే తొందరలో పౌడర్ రాసుకోనప్పుడు, గట్టిగా అరుస్తున్నప్పుడు, మెత్తగా మాట్లాడుతున్నప్పుడు, ఒక రాత్రి స్నానమాడి ముస్తాబైనపుడు, పురుడుకని పుట్టింటికి చేరినప్పుడు... ఉంటాయి అందమైన సమయాలు ప్రతి ఒక్కరికీ! అందం లేనిదెవ్వరికి? 'నిను చూసి కోరునేమో ప్రతి కన్నూ... ప్రియా... వారికి నా దృష్టి ఎక్కడ?' అన్నాడొక కవి. చూపు వేరు. దృష్టి వేరు. సౌందర్య దృష్టిని కనుగొనేవారు ప్రతి సందర్భంలో, ప్రతి సాధారణతలోనూ కనుగొంటారు. గరిక పచ్చ మైదానాలదే రంగైతే... తుపానులు రేగే ఎడారుల బంగారు వర్ణాన్ని ఏమనాలి? ఉన్నది ఉంటుంది. ఉన్నది ఏదైనా అది బాగుంటుంది. ప్రపంచ అందాల పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నాయి. వేడుకల కళ వేడుకలది. ఇదే సమయంలో పోషక ఆహారం, తగిన విశ్రాంతి, ఆర్థిక స్వాతంత్ర్యం, మాటకు విలువ, సంపదలో అధికారంలో సమ భాగస్వామ్యం కలిగిన ఆత్మగౌరవ జీవన సౌందర్యం ప్రతి మహిళకూ హక్కుగా ఉండాలని కోరుకోవడం సముచితమే! అది దృష్టి.

# దీర్ఘకాలిక భాషా విధానం కావాలె



తెలుగు మన మాతృభాష. అయినా, ఇతర భాషలకు దక్కే గౌరవం మన మాతృభాషకు దక్కడం లేదని తెలంగాణ హైకోర్టు జడ్జి ఒకరు ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా వారు తమిళంలోనే మాట్లాడుతారు. కానీ, ఇక్కడేమో ఆంగ్లంలో మాట్లాడినవారికే ఎక్కువ గౌరవం ఇస్తారు. ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసినవారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలి. తెలుగు మూల్యాంకనం చేసేవారి ప్రావీణ్యం, ప్రాతిపదిక ఏమిటో చెప్పాలని టీజీపీఎస్సీని ఈ సందర్భంగా ఆదేశించారు. భాష బోధనలో పిల్లలు సాహిత్య, సామాజిక, సాంఘిక, నైతిక విలువలు, చక్కటి సంభాషణా నైపుణ్యం, సమాచార లేఖనా నైపుణ్యం అలవడుతాయి. మాతృభాష బోధనలో అర్థవంతమైన నైపుణ్యం, సృజనాత్మకత, ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసం, దేశభక్తి వంటివి అలవడుతాయి. మాతృభాష నైపుణ్యం, ఇతర భాషల విధానం పట్ల ప్రజలు, ప్రభుత్వాల తీరుకు గ్రూప్-1 సంఘటన ఒక నిదర్శనం. భావ, జ్ఞాన ప్రసారానికి భాష వాహికగా ఉంటుంది. ఒక జాతి మనుగడ భాషపైనే ఉంటుంది. ప్రజల వ్యవహారంలో, విద్య ద్వారా భాష ప్రధానంగా కాపాడబడుతుంది. ప్రజల భాష ముఖ్యంగా వారి జీవన వ్యవహారంలో, సంస్కృతి, నాగరికత, వారి నిత్య కార్యకలాపాలు, విజ్ఞాన, సారస్వతం, కళల్లో నిక్షిప్తమై ఉంటుంది. దీన్ని వారసత్వంగా తర్వాతి తరానికి అందజేయబడుతుంది. మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దేది విద్య. అలాంటి విద్యకు భాష జ్ఞాన వాహకంగానే పరిమితం కాదు, సృజనకు తోడ్పడే అతి ముఖ్యమైన సాధనం. ప్రహ్లాదుడు 'సారమెల్ల చదివితి తండ్రీ' అన్నట్టుగా మాతృభాషలో విద్యను అభ్యసించడం ద్వారా జ్ఞాన సముపార్జనతో పాటుగా అర్థవంతమైన అభ్యసన సాధ్యమవుతుంది. ప్రాచీన కాలం నుంచి ఇప్పటివరకు ప్రజల భాషకు తగిన గౌరవం లభించడం లేదు. భాష బహిరంగమైన విద్య ఒకప్పుడు రహస్యంగా దాచిపెట్టబడింది. ఆధునిక కాలంలో విద్య అందరికీ లభించే సమయానికి ప్రపంచ భాషలు మనుషుల మధ్య అనేక అంతరాలను సృష్టిస్తున్నాయి. మరీ ముఖ్యంగా గత అర్ధ శతాబ్దంలో తీవ్ర మార్పులు వచ్చాయి. డెబ్బయ్యవ దశకం వరకు ఉర్దూ మాధ్యమంలో చదువు కొనసాగింది. తర్వాత తెలుగు మాధ్యమ పాఠశాలలు వచ్చాయి. 2012 తర్వాత ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ మోడల్ స్కూళ్లతో ప్రభుత్వం విద్యను పరిచయం చేసింది. ఇప్పుడు దాదాపుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఆంగ్ల మాధ్యమంలోనే ఉన్నాయి. అంటే, ఒక తరం చదివిన చదువు తర్వాతి తరానికి ఉపయోగపడటం లేదు. ఇది ప్రభుత్వాలు తీవ్రంగా ఆలోచించాల్సిన విషయం. దీర్ఘకాలిక ప్రణాళిక కలిగిన విద్యాప్రణాళిక సమాజానికి శ్రేయస్కరంగా ఉంటుంది. ఆంగ్ల మాధ్యమం లేదా ఇతర భాషలను నేర్చుకోవడమనేది ఐచ్ఛికంగా ఉన్నప్పటికీ.. విద్య, ఉపాధి, సామాజిక గౌరవం మూలంగా ప్రజలు మాతృభాషకు గౌరవం ఇవ్వడం లేదు. ఇది దీర్ఘకాలికంగా సమాజాన్ని గుణాత్మక దోషం వైపు నడిపించే అంశంగా పరిగణించాలి. ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగడమే వివేకం అంటారు. తెలుగు భాష పరిస్థితి ఇప్పుడు అధోగతికి చేరుతుందన్నది భాషావేత్తల ఆందోళన. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా జరిగాయి. ప్రథమ భాషగా 12వ తరగతి వరకు తెలుగును తప్పనిసరి చేయాలనుకున్నా వివిధ కారణాల వల్ల 10వ తరగతి వరకు మాత్రమే పరిమితం చేస్తూ పాలనాపర నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ విద్యలో ద్వితీయ భాషగా తెలుగు స్థానంలో సంస్కృత భాష ప్రవేశపెట్టడం గురించి భాషావేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. వారి ఆవేదన, ప్రజల ఆవేదన అర్థవంతమైనది. భావి సమాజానికి విద్య ఒక్కటే చాలదు. విలువలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, విలువలు గల సమాజ నిర్మాణానికి మాతృభాష అభ్యసనం తప్పనిసరి. ఇక్కడ సమాజం ఆలోచించాల్సింది ఉంది. ఎలాగూ విద్య మాధ్యమం ఆంగ్లభాషలోనే ఉన్నది. మాతృభాష ఒక విషయంగా కూడా చదవకపోతే వారు ఆత్మవిశ్వాసంతో ఎలా జీవించగలుగుతారు. భావ వ్యక్తీకరణ ఎలా చేయగలుగుతారు. సమాజంలోని సంక్లిష్టతలను, జీవిత సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో ఆలోచించాలి. ఇంటర్మీడియట్ స్థాయిలో పిల్లలు కౌమార దశలో ఉంటారు. వారికి మాతృభాష తెలుగు తప్పనిసరి. భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం '14,130' మంది సంస్కృతం మాట్లాడుతున్నారు. భారతదేశంలో సంస్కృత భాష సాహిత్యపరంగా నిద్రాణమై ఉన్నది. ప్రజల వాడుక పరంగా మృత భాషగా ఉన్నది. మెకాలే మినిట్ ఆన్ ఎడ్యుకేషన్ కీలక విద్యాపత్రంతో భారతదేశంలో ఆంగ్లేయ విద్యా విధానాన్ని అమలు చేయడంతో ఆంగ్ల విద్యా బోధనకు పునాది, సంస్కృత భాషకు సమాధి కట్టబడింది. వలస పాలనలో పరిపాలనా భాషగా ఆంగ్లం ప్రోత్సహించబడింది. అప్పటివరకు భారతీయ విద్యాబోధనలో ఉన్న సంస్కృతం, అరబిక్, పర్షియన్ భాషలు కనుమరుగయ్యాయి. తెలుగు భాషకు సంస్కృత భాషతో సమానమైన ప్రాచీన హోదా గుర్తింపు, రాజ్యాంగ గుర్తింపు ఉన్నది. ఆధునిక, సాంకేతిక ఉపకరణాలన్నీ చక్కగా తెలుగును ధరించాయి. కృత్రిమమేధ సైతం తెలుగు భాషను చక్కగా అర్థం చేసుకుంటున్నది. మారగలిగే స్వభావం ఉన్న భాష ఎప్పటికీ నిలబడగలుగుతుంది. సులువుగా వ్యాప్తిచెందుతుంది. ఆధాన ప్రధానాలతో తెలుగు భాష చక్కగా విస్తరించి, 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో అధిక జనాభా మాట్లాడే భాషల్లో హిందీ, బెంగాలీ తర్వాత 2వ స్థానంలో ఉన్నది. తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ విద్యను అందించడానికి ఇంటర్మీడియట్ బోర్డును 1971లో స్థాపించారు. విద్యార్థులకు ప్రథమ భాషగా ఆంగ్లం, ద్వితీయ భాషగా తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్, ఫ్రెంచ్, తమిళం, కన్నడ, ఒరియా, మరాఠి.. తృతీయ భాషగా ఆప్షనల్ సబ్జెక్ట్స్ ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే తెలంగాణలో తెలుగు ద్వితీయ భాషగా, ఆప్షనల్ భాషగా విద్యార్థులు ఎంపిక చేసుకోవడమేమిటని చాలాకాలంగా విద్యావేత్తలు, మాతృ భాషాభిమాన సంస్థలు, వ్యక్తులు ఆందోళనను వ్యక్తంచేస్తూనే ఉన్నారు. అయినా విద్యావిధానం, ఉపాధి అవకాశాలు, తల్లిదండ్రుల ఆశల పేరుతో ఇన్నాళ్లు నెట్టుకొచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు బోధించే అధ్యాపకులు మాత్రమే ఉన్నారు. సంస్కృత భాషా బోధనకు అధ్యాపకులు లేరు. ఇంటర్మీడియట్ బోర్డు సంస్కృత భాషను ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా తీసుకునే విద్యార్థుల సంఖ్య, అవసరమయ్యే సంస్కృత అధ్యాపకుల సంఖ్య కోసం విచారిస్తూ ఉత్తర్వులను జారీచేసింది. విద్యలో శాస్త్రీయత ఉండాలి. కేంద్రప్రభుత్వం తెచ్చిన నూతన విద్యావిధానం-2020లో కూడా మాతృభాషకే పట్టం గట్టింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఆంగ్లాన్ని ప్రథమ భాషగా, ద్వితీయ భాషగా ఉన్న తెలుగు స్థానంలో సంస్కృత భాషకు చోటిస్తే తల్లి భాషను శాశ్వతంగా పిల్లల నుంచి వేరవుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భాషా బోధనలో పిల్లలు సాహిత్య, సామాజిక, సాంఘిక, నైతిక విలువలు,

# తెలంగాణ ప్రతిబింబం జానపద కళారూపం



తెలంగాణ జన జీవితంతో పెనవేసుకున్న జానపద కళారూపం పిట్టల దొర. సమాజంలో మంచిని చెప్తూ, చెడును వ్యంగ్యంగా ప్రశ్నిస్తూ, సమాజాన్ని మేల్కొలిపే నిజమైన వైతాళికులు ఈ తుపాకీ రాముళ్లు. ఈ జానపద కళారూపాన్ని బుడిగెజంగాలు ప్రదర్శించేవారు. మొదటగా కూచిపూడి బాగవతులు ఈ జానపద వృత్తిని ఆశ్రయించి జీవనం కొనసాగించారు. నాటి తెలంగాణ సమాజంలో ప్రగల్భాలు పలికేవారు తరచూ తారసపడే రోజుల్లో ఇలాంటి కోతల రాయుళ్లను ఎండగట్టి, వారి నిజస్వరూపాన్ని బహిర్గతం చేసేవారు. ఇలాంటివాళ్లను చూసి నవ్వుకోవడం సమాజానికి పరిపాటి. కానీ, వారు చెప్పే విషయాలను విని కొందరైనా ఆలోచించే వ్యక్తులు లేకపోలేదు. చాలా జానపద కళారూపాల్లో హాస్యం పోషించబడుతుంది. కొంతైనా బూతు లేకపోతే కవిత్వాన్ని తిరస్కరించేవారు కూడా లేకపోలేదు. అలాంటిది జానపద కళారూపాల్లో హాస్యానికి ప్రత్యేకమైన స్థానం కల్పించారు జానపదులు. తోలుబొమ్మలాటలో, వీధి భాగవతాల్లో, జంగం కథల్లో, హరికథల్లో హాస్యాన్ని పోషించడానికి ప్రత్యేకమైన పత్రాలుండేవి. ఈ తుపాకీ రాముడి జానపద కళారూపంలో వేషధారణ కూడా ప్రత్యేకంగా ఉంటుంది. చారిత్రక నేపథ్యంగా చూసినా, సమాజ సంస్కృతి, సంప్రదాయబద్ధంగా చూసినా ఈ జానపద కళారూపం వాటిలో ప్రతిబింబిస్తుంది. తుపాకీ రాముని వేషం ధరించేవారు ఖాకీ రంగు ప్యాంటు, అదే రంగు పాత చొక్క, తల మీద ఇంగ్లీషువాళ్లు ధరించే టోపి, భుజం మీద కర్ర తుపాకీ, ఎడమ భుజానికి జోలె వేసుకొని, ఒక కాలు ప్యాంటు చివరను పైకి మడుస్తారు. కొంత మంది వేషంలో చిరిగిన మేజోళ్లు, పాత బూట్లు తొడుక్కొని, జేబులో బీడీలు పెట్టిన సిగరెట్ ప్యాకెట్టు పెట్టుకొని విచిత్రమైన వ్యక్తిలా సమాజానికి కనిపిస్తారు. దాదాపు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ తుపాకీ రాములు కనిపిస్తారు. పూర్వ కాలంలో 'వెంకట్రాముడు' అనే బుడిగె జంగం కళాకారుడు ఈ తుపాకీ రాముడి వేషం ధరించి సమాజంలో తనకంటూ గొప్ప స్థానాన్ని ఏర్పర్చుకున్నాడు. ఈ జానపద కళారూపంలో వేషం వేసే ప్రతి ఒక్కరిని 'తుపాకీ వెంకట్రాముడు' అని పిలవడం పరిపాటిగా మారింది. రాన్రాను విభిన్న పాటాంతరాల సమన్వయంతో 'వెంకట' అనే పదం జారిపోయి తుపాకీ రాముడిగా వ్యవహారమైంది. ఈ తుపాకీ రాముడు జానపద కళారూపం వైయుక్తిక కళారూపం. ఒక్కరే ఈ కళారూపాన్ని ప్రదర్శిస్తారు. తన దగ్గర ఉన్న కర్ర తుపాకీతో కాకులు మొదలైన పక్షులకు గురిపెట్టి 'ఢాం' అని నోటితో శబ్దం చేస్తూ అందరినీ నవ్విస్తుంటాడు. కాబట్టి, క్రమేణా అతన్ని 'పిట్టల దొర' అని పిలవటం మొదలైంది. తెలంగాణ సమాజంలో 'లత్కోర్ సాబ్' అనే పేరుతో కూడా ఈ జానపద కళారూపం ప్రసిద్ధి. ఈ తుపాకీ రాముడు తన ప్రసంగాన్ని యుద్ధ పరాక్రమంతో మొదలుపెట్టి, దేశాన్ని పాలించే రాజు వద్ద ఉన్న మంత్రులను పరిచయ వాక్యం చేస్తాడు. అందరికంటే తానే రాజుకు అత్యంత సన్నిహితుడినని, రాజు తన సలహా తీసుకోకుండా ఏ పని తలపెట్టడని, తను లేకుంటే రాజుకు ఏ పని చేతకాదని చెప్పుకొంటాడు. తాను గల్లా వసూలుకు బయల్దేరానని, ప్రజలందరికీ 'బంగ్లా'లు కట్టిస్తున్నానని, తన బంగ్లా (బంగళా) వద్ద ప్రజలకు విందు ఏర్పాటుచేశానని, ఆ విందు ఏర్పాట్లను వివరిస్తాడు. తన వద్ద ఉన్న బంగారాన్ని కుక్క ముడితే బావిలో పారేశానని, మీకు కావాలంటే మేలు రకానికి వడ్లను పంపిస్తానని, తన వద్ద ఉన్న వరి రకాలను చెప్తుంటాడు. తన అత్త పెండ్లి కోసం గల్లా వసూలు చేస్తున్నానని, దేశంలోని గొప్ప గొప్పవాళ్లు తన అత్తపెండ్లికి వస్తున్నారని, పెండ్లి ఏర్పాట్లు గొప్పగా చేస్తున్నానని చెప్తాడు. కాబట్టి ఊళ్లోవాళ్లంతా వెంటనే ఇంటికి మానెడు ధాన్యం కొలవాలని పురమాయిస్తాడు. హాస్యం పండించే విధంగా పైన పేర్కొన్న ఘట్టాలకు సంబంధించిన మాటలు వల్లిస్తూ, వాచికానికి అనుగుణమైన ఆంగికాన్ని అభినయిస్తాడు. ఈ వేషానికి సంబంధించిన ప్రసంగ పాఠానికి మించి, ప్రజల మెప్పు పొందటంలో విజయం సాధిస్తాడు. తుపాకీ రాముడు తన ప్రతాపాన్ని నవ్వు పుట్టించే విధంగా చాటుకుంటాడు. ప్రజలకు తాను కట్టించే బంగ్లాల గొప్పతనాన్ని ఈ విధంగా తెలియజేస్తాడు. 'ఇక్కడ ఊరి బైట ఇప్పుడు సర్కారు బంగ్లాలు గట్టిస్తున్న. పెద్ద పెద్ద బంగ్లలు వద్తున్నయి. వేదంత్రాల బంగ్లాలు. బంగ్లకొక్క లక్ష రూపాయల్ కర్చైపోతున్నయి. జద్దాల జిలేమాల్.. గాలివెద్తె గల గల. వాన వద్తె జల జల.. తుంగవి వాసాలు.. వరిగడి దూలాలు. వర్యాకు కప్పు, ఏపవి నిచ్చెన్లు, మీదికెల్లి వాన వద్తా వుంటె, బంగ్లా కింది కెల్లి వాన నీళ్లు పడిపోతున్నయి. అటువంటి గట్టి బంగ్లాలు గట్టిపిస్తున్న ఇప్పుడు' అంటూ అపూర్వ, విచిత్రమైన బంగళాల నిర్మాణాన్ని వివరించి వినోదం కలిగిస్తాడు. బంగ్లా వద్ద ఇచ్చే విందు విశేషాలను ఇలా తెలుపుతాడు. 'బంగ్లా కాడ దావత్ జెయ్యనీకి బియ్యం గొండవొయిన. చెరువుల నానబోసి తూముకింద మంట బెట్టిన. పొట్టు పలావ్ జేసిన. తెడు చాయ్ జేసిపెట్టిన. చాలామందిని పిలువనంపిన. భోజనాలకు మొకం కడుక్కొని రమ్మంటే, కడుక్కోకనే వొచ్చింద్రు. వాళ్లకు ఏం కూరగాయలు వొండిపెట్న అనుకున్నావు మారాజా. అటువంటి కూరగాయలు మీరు గూడంగ ఎన్నడు రుచిచూసిండరు. అంత మంచి కూరగాయలు జేపిచ్చిన. పొవ్వాకిత్తుల పొగు సేపిచ్చిన, గాంచునూనె తాలింపేసిన. ఒక సంచి ఉప్పు బోసిన. ఒక మిరపకాయేసిన మారాజా. ఒక బస్త యాపకాయ దెచ్చిన. పచ్చిపులుసు పిసికి పెట్టినాను వాళ్లకు. పొట్ట నిండా అన్నం తినాల్నని జమ్మాకేమో ఇస్తార్లేసిన. తుమ్మాకేమో డొల్లలు గుట్టిచ్చిన. ముగ్గురి నడుమ ఒక్క మెతుకు ఇడ్సిపెట్టిన.

# నేడే పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష

## జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ బైరి ప్రభాకర్




వరంగల్ **(కదిలించే వార్త) మే 12:**రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో 3 సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటుగా, వ్యవసాయ డిప్లొమా, వెటర్నరీ డిప్లొమా ప్రవేశం కోసం జరిగే పాలీసెట్-2025ను మే 13వ తేదీ (మంగళవారం) రోజున ఉ. 11.00 గం. నుండి మ. 1.30 గం. వరకు నిర్వహించనున్నారు, ఇందు కోసం సకల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వరంగల్ జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1,06,000 మంది అభ్యర్థులు హాజరవుతున్న ఈ పరీక్షకు వరంగల్ నగరంలోని 12 కేంద్రాల నుండి 6424 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి ఒక గంట ముందుగానే, ఉదయం 10.00 గంటలకే, అనుమతిస్తారు. కావున విద్యార్థులు ఉదయం 10.00 గంటలకే పరీక్ష హాలులోకి చేరుకొని ఓ ఎం ఆర్ షీట్లోని రెండు వైపుల లోని వివరాలు పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట హెచ్ బి/2బి బ్లాక్ పెన్సిల్, ఎరేసర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక వెంట తీసుకొని రావలన్నారు. పరీక్ష ప్రారంభమైన ఉ. 11.00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా అభ్యర్థిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడరని తెలిపారు. హాల్ టికెట్ మీద ఫోటో లేకపోతే ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో, ఐ డి ప్రూఫ్ (ఆధార్ కార్డు) తప్పనిసరిగా తీసుకురావాలి. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించ బడవు అని తెలియజేసారు.

# వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ ప్రముఖులు



పులివెందుల **(కదిలించే వార్త) మే 12:** వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి పరామర్శించారు. వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి మూలంరెడ్డి ధ్రువకు మారరెడ్డి సోమ వారం నాడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి శ్రీ సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలంలోని కల్లి తాండా గ్రామానికి వెళ్లి దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మురళి నాయక్ తండ్రి శ్రీ రాం నాయక్, తల్లి జ్యోతి భాయిని ఓదార్చి, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మురళి నాయక్ సమాధిని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విజయ జ్యోతి మురళి నాయక్ కుటుంబానికి తన ఒక నెల పెన్షన్ మొత్తం 50,000/- నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులు ఎప్పటికీ మరచిపోలేనివారని, మురళి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో , ప్రొద్దుటూరు, కమలాపురం అసెంబ్లీ సమన్వయకర్తలు , ఇర్ఫాన్ భాష ,అశోక్ కుమార్ రెడ్డి, పిసిసి డెలిగేట్ డాక్టర్ అన్వర్, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, మైనార్టీ నగర అధ్యక్షులు ముబారక్ భాషా, హరి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హజ్ యాత్రికుల ప్రయాణాల సౌకర్యాల గురించి చర్చ

## రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా.



పులివెందుల **(కదిలించే వార్త) మే 12:** కర్ణాటక స్టేట్ లోని బెంగళూరు లో ఉన్న హజ్ భవనం లో ఆంధ్ర నుండి హజ్ యాత్రకు వెళ్లానున్న ముస్లిం సోదరుల సదుపాయల విషయమై హజ్ భవనం లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఏపీ స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ హస్సన్ భాషా తో కలిసి సందర్శించిన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా. కర్ణాటక మైనార్టీ వక్ బోర్డు మినిస్టర్ బి.జె జమీర్ హమీద్ ఖాన్, కర్ణాటక హజ్ కమిటీ చైర్మెన్ జుల్ఫికర్ అహమ్మద్ ఖాన్, మెంబెర్ తన్వీర్ పీరా హస్మీ, మౌలానా అబ్దుల్ రషీద్ ని ఏ.పి హజ్ కమిటీ చెర్మెన్ హాసన్ భాషా , డైరెక్టర్ మహబూబ్ భాషా వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి హజ్ భవన్ యొక్క సంభాషణ హజ్ కు వెళ్లానున్న యత్రికుల సౌకర్యల గురించి సంబసించడం జరిగింది.

# పులివెందుల నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

## ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కలిసిన బీటెక్ రవి



పులివెందుల **(కదిలించే వార్త) మే 12:** పులివెందుల నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బీటెక్ రవి ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) విజయవాడలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల వివరాలను వివరించారు..ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలో పాడా నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు ఇందుకు స్పందించిన నారా లోకేష్ స్పందిస్తూ పులివెందుల నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఆమె ఇచ్చారు. బీటెక్ రవితో పాటు పులివెందుల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# సంస్థాగత నిర్మాణంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి ఉండాలి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల **(కదిలించే వార్త) మే 12:** హనుమకొండ జిల్లా పరకాల నియోజక వర్గం గీసుగొండ మండలం కొనాయ మాకుల లోని పిఎస్ఆర్ గార్డెన్స్ లో గీసుగొండ, సంగెం మండలాల 15,16,17 డివిజన్ ల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి, పిసిసి పరిశీలకులుగా ఎమ్మెల్సీ ఎండి అమిర్ అలీ ఖాన్, పిసిసి అబ్జర్వర్ శ్రీ రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ కి బల్లమైన మండలం గీసుగోండ అని, ఒకప్పుడు బలహీనంగా ఉన్న సంగెం మండలం బలమైన మండలంగా ఎదిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలు ఎన్నికలు పండుగ వాతావరణంలో జరుపుకోవాలని, పార్టీకి అంకితమై పూర్తిస్థాయిలో పనిచేసే ఉత్సాహవంతులైన వారు ముందుకు రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని, బాధ్యత గా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2017కు ముందు నుండి పార్టీ మార కుండా కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, డివిజన్ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

# వెలిదండ్ల, గురుజాల, సింహాద్రిపురం, బిధనం చెర్లగ్రామాలలో ఘనంగా మొలకల పౌర్ణమి వేడుకలు




సింహాద్రిపురం **(కదిలించే వార్త) మే 12:** సింహాద్రిపురం మండలంలోని వెలిదండ్ల, బిధునంచర్ల, సింహాద్రిపురం, గురుజాల గ్రామంలో సోమవారం మొలకల పౌర్ణమి వేడుకలను గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా వైశాఖ శుద్ధభి పౌర్ణమి రోజున ఈ వేడుకలు జరుపు కోవడం ఆనవైతిగా వస్తుందని గ్రామ ప్రజలు తెలిపారు. ప్రతి ఇంటి నుంచి తొమ్మిది రకాల ధాన్యాలను సేకరించి కుంపట్లలో వేసి 11 రోజుల పాటు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మొలకల కుంపట్లను తలపై పెట్టుకుని, కోలాటం వేస్తూ గ్రామాలలోని దేవాలయాల వద్ద ఈ మొలకల కుంపట్లను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడ స్వామి ఆశీస్సులు తీసుకొని ప్రసాదం పంపిణీ చేశారు. వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి, పాడిపంటలు బాగా పండాలని ప్రతి ఏటా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మొలకలలలో ఖనిజాలు, ప్రోటీన్లు విటమిన్లు సమృద్ధి ఉండి ఇవి ఆరోగ్యకరమైనవిగా గుర్తించబడ్డాయి. వీటిని మొలకల పౌర్ణమి రోజు ప్రత్యేకంగా తయారు చేసి తినడం ఆనవాయితీగా వస్తుందని గ్రామ ప్రజలు తెలిపారు.

# ఘనంగా టిడిపి మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు



కూడేరు **(కదిలించే వార్త) మే 12:** టిడిపి కూడేరు మండల కన్వీనర్ చోళసముద్రం మురళి జన్మదిన వేడుకలను సోమవారం ఆవపార్టీ నేతలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఆయనకు నేతలు స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి గుండా శివయ్య ,మండల నాయకులు జయప్రకాష్ గౌడ్, పుట్ట నరేష్ ,అంజి గౌడ్, దేవరాజ్ నాగిరెడ్డిపల్లి హరి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని నిరాహార దీక్ష చేస్తున్న అఖిలపక్ష కమిటీకి సంపూర్ణ మద్దతు తెలియజేసిన బండారు కుళ్లాయప్ప




గార్లదిన్నె **(కదిలించే వార్త) మే 12:** అనంతపురం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఆఫీస్ ఎదురుగా సేవ్ ఆర్డిటి, ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని నిరాహార దీక్ష చేస్తున్న వంటి అఖిలపక్ష కమిటీకి మద్దతు తెలియజేసి సమావేశంలో కుళ్ళా యప్ప మాట్లడుతూ ఆర్డిటి సంస్థ అనంతపురం జిల్లా కేంద్రంలో విద్యా ,వైద్యం ,మహిళా సంఘాల అభివృద్ధి ,గృహాల నిర్మాణం ,అగ్రికల్చర్ మొదలైన రంగాల్లో ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించినటువంటి ఆర్డిటి సంస్థ కు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ నిలుపదల చేయడం చాలా దుర్మార్గం ,ప్రభుత్వాలు చేయలేని పనులు కూడా ఆర్డిటి సంస్థ పేద ప్రజలకు సేవచేస్తుంది. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# అమరవీరుడు, అమర జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సాకే శైలజనాథ్ మాజీ మంత్రి.



గార్లదిన్నె **(కదిలించే వార్త) మే 12:** దేశభద్రత కోసం దేశ సమగ్రత కోసం పాకిస్తాన్ తో జరిగినటువంటి యుద్ధంలో, విరోచితంగా పోరాడి ప్రాణాలు వదిలినటువంటి అమరు జవాన్ మురళి నాయక్ మృతికి , ఆయన ఆత్మకు శాంతి కలగాలని సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలం, కల్లి తండాకు చెందినటువంటి మురళి నాయక్ దేశ సేవ కోసం ముందుకు వచ్చి, దేశానికి సేవ చేయటంలోని నిజమైనటువంటి ఆనందం ఉన్నదని గ్రహించి, ఈనెల 8వ తారీఖున పాకిస్తాన్ తో జరిగినటువంటి యుద్ధంలో శత్రు దేశ, ఉగ్రవాదులతో, తీవ్రవాదులతో విరోచితంగా పోరాడి వీరమరణం పొందడం జరిగినది.. మురళి నాయక్ గారు యావత్తు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి యువతకు కూడా ఆదర్శంగా నిలవడం జరిగింది.. ఎక్కడో సరిహద్దుల్లో జవాన్లు తమ విధులు సక్రమంగా నిర్వహించడం వలన, జమ్మూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతీయ పౌరులు ప్రతి ఒక్కరు కూడా తమ తమ కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నారని, భవిష్యత్తులో ప్రతి ఒక్క యువత దేశ రక్షణ వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శివశంకర్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు పాలే జయరాం నాయక్ జడ్పిటిసి నగేష్ నాయక్ కృష్ణా నాయక్ సర్పంచ్ మురళి నాయక్ ధనుంజయ నాయక్ మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు




# వివాహానికి 10000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి



గార్లదిన్నె **(కదిలించే వార్త) మే 12:** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కోటంక గ్రామంలో నివాసంఉంటున్న ఆంజనేయులు కొడుకు సునీల్ కుమార్ వివాహంకు ?10000 ఆర్థిక సహాయం చేసిన నిరుపేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యాంక్ చైర్మన్ మరియు శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ మండల కన్వీన జయరాముడు కార్యకర్తలు చిత్తరిచేడు గోపాల్ గంగాధర పాల్గొన్నారు.

# సంస్థాగత ఎన్నికల నిర్మాణ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

### సంస్థాగత నిర్మాణం వైపు కాంగ్రెస్ అడుగులు

### భూపాలపల్లి నియోజకవర్గం ఘనపురం మండలంలో ప్రతిపాదనల స్వీకరణ.



ములుగు ఘణపురం **(కదిలించే వార్త) మే 12:**కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంస్థాగత నిర్మాణంలో భాగంగా, భూపాలపల్లి నియోజకవర్గం ఘనపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ స్కూల్ లో మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంస్థాగత నిర్మాణం సమావేశానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా పరిశీలకుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాసంపెల్లి లింగాజి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా ఘనపురం మండల కేంద్రంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని, మండల స్థాయి నుంచి పీసీసీ దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేసేందుకు మండల కమిటీ(అధ్యక్షుడు) కి గ్రామ కమిటీ(అధ్యక్షుడు)కి ప్రతిపాదనలు పంపేందుకు, ఆసక్తి ఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ సకాలంలో బయోడేటా, పాస్ ఫోటోతో ప్రతిపాదన సమర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ, అనుబంద సంస్థల, బ్లాక్ అధ్యక్షుడు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అఖిలభారత యువజన సమైక్య 17 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి. యువజన నాయకుడు నాగార్జున పిలుపు.




వరదయ్యపాలెం **(కదిలించే వార్త) మే 12:** తిరుపతి జిల్లా వరదయ్యపాలెం లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల పోస్టల్ ఆవిష్కరించడం జరిగింది ఆయన ఈనెల 15. 16. 17. 18 తిరుపతిలో జరుగుతున్న 17వ జాతీయ మహాసభలు నియోజకవర్గ స్థాయిలో ఉన్న యువత యువకులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలో యువతకు రానున్న కాలంలో భవిష్యత్తు తరాలకై అందరికీ విద్యా. వైద్య.ఉపాధి.కొరకు జరిగే ఈ మహాసభలో చాలా విలువైనవని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని.నిరుద్యోగ భృతి. ఇవ్వాలని 2020 నూతన జాతీయ విధానాన్ని రద్దు చేయాలి ఎన్నికల సంస్కరణలు తీసుకురావాలి ప్రభుత్వ రంగాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలినీ సేవ్ ఇండియా చేంజ్ ఇండియా. అవినీతి అంతం ఏఐవైఎఫ్ పంతం. మా దేహం మొక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కాని దేశ రక్షణ కొరకు జరిగే ఈ మహాసభలు అందరూ పాల్గొని ఈ మహాసభ జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సత్తెడు నియోజకవర్గ ఇన్చార్జి తరుణ్ కుమార్ సీనియర్ సిపిఐ నాయకులు సిద్దులయ్య,చంద్రశేఖర్, విద్యార్థి సంఘ నాయకులు మోహన్,మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా త్యాగరాజ స్వామి విగ్రహ ప్రతిష్ట



వేంపల్లె **(కదిలించే వార్త) మే 12:** స్థానిక గాండ్ల వీధిలో(ఆర్టీసీ బస్టాండ్ పక్కన) వెలసిన నూతన త్యాగరాజ ఆలయంలో త్యాగరాజ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం, విగ్రహ ప్రాణ ప్రతిష్ట, గో దర్శనం, జ్వాలా దర్శనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు త్యాగరాజ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. నాయి బ్రాహ్మణులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు స్థానిక ఉర్దూ షాది ఖానా కళ్యాణమండపంలో గొప్ప నాదస్వర కచేరి ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వెంకటరత్నం, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళి నాయక్ మృతి బాధకరం

### - టిడిపి నేతలు రఘునాథ్ రెడ్డి, రామమునిరెడ్డి

### - చిత్రపటానికి ఘన నివాళులు



వేంపల్లె, **(కదిలించే వార్త) మే 12:** దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీసత్యసాయి జిల్లా, కళ్లితాండాకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ మృతి చాలా బాధాకరమని తెలుగుదేశం పార్టీ నేతలు రఘునాథ్ రెడ్డి, రామమునిరెడ్డి లు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వీర జవాన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారత్ మాతాకు జై, మురళి నాయక్ అమర్ రహై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుక్త వయసులోనే దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన అగ్ని వీరుడు మురళి నాయక్ సేవలతో భారతావణి పునీతమైందన్నారు. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతూ వీర మరణం పొందారని, వీర జవాన్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ గా పసుపు లేటి హరి ప్రసాద్

## హర్షం వ్యక్తంచేసిన జనసేన నాయకులు దాసరి రవిశంకర్



వేంపల్లి **(కదిలించే వార్త) మే 12:** ఏపి రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా జనసేన పార్టీ నాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ నియమితులైనందుకు ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో విడత నామినేటెడ్ పదవులకు సంబంధించి 22 కార్పొరేషన్ సంస్థలకు చైర్మన్ల నియామకం చేపట్టిందని ఇందులో భాగంగా టిడిపికి 16, జనసేన పార్టీకి 3, బిజెపికి 1, అమరావతి జేఏసీ కి 2 కేటాయించారని తెలిపారు. వీటిలో ఏపి రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పసుపు లేటి హరి ప్రసాద్ నియమితులైనందుకు దాసరి రవిశంకర్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హరి ప్రసాద్ జన సేన పార్టీకి విధేయుడు గా ఉంటూ పార్టీకి చేసిన సేవలను పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గుర్తించి హరిప్రసాద్ కు చైర్మన్ పదవి ఇచ్చినందుకు పవన్ కళ్యాణ్ కు, ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# అనుమానితులు ఎవరైనా ఉంటే సమాచారం ఇవ్వండి

### - ధ్రువపత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

### - సీఐ నరసింహులు.





వేంపల్లి **(కదిలించే వార్త) మే 12:** అనుమానితులు ఎవరైనా ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వేంపల్లి, ఆర్కే వ్యాలీ సిఐలు నరసింహులు, ఉలసయ్య లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం తెల్లవారుజామున స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు.వివిధ చోట్ల ఇళ్లలో మమ్మురంగా తనిఖీలు చేశారు. స్థానిక ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి కొత్త వ్యక్తులు ఎవరైనా కాలనీకి వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అనుమానితులుగా ఉన్న వారి వివరాలు పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రశాంత జీవనం గడపాలని ఎలాంటి సమస్య ఉన్న పోలీసుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. అలాగే వేంపల్లి పరిధిలో వాహనాల తనిఖీ నిర్వహించగా సరైన పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి, వేముల, ఆర్కే వ్యాలీ, చక్రాయపేట ఎస్సైలు ప్రవీణ్ కుమార్, రంగారావు, చంద్రశేఖర్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రాల వద్దకు ప్రదక్షిణలు చేస్తున్న ప్రజలు
## ఏమీ పట్టనట్లు మౌనం వహిస్తున్న అధికారులు



వేంపల్లె (కదిలించే వార్త) మే 12: రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ స్పెషల్ క్యాంపులను ఏర్పాటు చేస్తామని చెప్పడంతో ప్రజలు ఆధార్ కేంద్రాల వద్దకు వెళ్లి ప్రదక్షిణలు చేస్తున్నారు. అయితే గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వేంపల్లెలోని ఒక గ్రామ సచివాలయంలో కూడ ఆధార్ సెంటర్లు పెట్టక లేదు. అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు మౌనం వహిస్తున్నారు. ఆధార్ క్యాంపులు పెట్టి చిన్న పిల్లలకు పేర్లు నమోదు చేసుకొనేందుకు, ఆధార్ కార్డులో ఉన్న తప్పులను సరి చేసేందుకు అవకాశం ఉండడంతో ఆధార్ సేవలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. మే 5 నుండి విడతల వారిగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఎక్కువగా పెట్టి ఆధార్ కార్డు సమస్యలకు పరిష్కారం చూపుతామని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆధార్ కార్డు స్పెషల్ క్యాపులను అధికారులు ఏర్పాటు చేయక పోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కత్తులూరులోని సచివాలయంలో ఉన్న ఆధార్ కేంద్రం కూడ పని చేయక పోవడంతో వేంపల్లె గ్రామానికి చెందిన ప్రజలు పనులు విడిచు పెట్టుకొని ప్రతి రోజూ కత్తులూరుకు వెళ్లుతున్న అక్కడ ఆధార్ సేవలు అందడం లేదని ప్రజలు అంటున్నారు. స్పెషల్ క్యాపులను ఏర్పాటు చేస్తారని పత్రికల్లో వచ్చినప్పటికి ఇంతవరకు మండలంలో ఒక్క చోట కూడా ఆధార్ స్పెషల్ క్యాపులను ఏర్పాటు చేయలేదు. దీంతో ఎప్పుడు ఆధార్ స్పెషల్ క్యాపులను ఏర్పాటు చేస్తారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఆధార్ కేంద్రాలను అంగన్వాడీ కేంద్రాల్లో కూడ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి పట్ల స్పందించాలి

-విదేశీ నిధులు వచ్చేలా చర్యలు చేపట్టాలి

- కూడేరులో దళిత ,గిరిజన, వికలాంగ ,మహిళ , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా



కూడేరు (కదిలించే వార్త) మే 12: దళిత ,గిరిజన, వికలాంగ , నిరుపేదలకు నిస్వార్థంతో సేవలందిస్తున్న ఆర్డిటి సంస్థ పట్ల కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం ఏమిటని దళిత, గిరిజన ,వికలాంగ ,మహిళా, ప్రజా సంఘాలు ,రాజకీయ పార్టీల నేతలు ధ్వజమెత్తారు. ఆర్డిటి సంస్థకు విదేశీ నిధులు అందేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం కూడేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట దళిత ,గిరిజన, వికలాంగ ,ప్రజా ,మహిళా సంఘాలు ,రాజకీయ పార్టీల నేతలు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు .తొలత ఆర్టీసీ బస్టాండ్ నుంచి పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చారు. ధర్నా సందర్భంగా ఎంపీపీ నారాయణ రెడ్డి, సర్పంచ్ లలితమ్మ, దండోరా నేతలు రాజా ,లక్ష్మన్న, వైయస్సార్ సిపి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి , శంకర్ నాయక్ తోపాటు మరి కొందరు నేతలు మాట్లాడారు. ఆర్డిటి సంస్థ నిరుపేదలు ,విద్యార్థులు, వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. ప్రభుత్వాలు చేయలేనీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిందన్నారు. అలాంటి



సంస్థకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాల్సింది పోయి నిధులు రాకుండా ఆంక్షలు విధించడం ఏమిటనే ప్రశ్నించారు. విదేశీ నిధులు రాకుంటే ఆర్డిటి సంస్థ ద్వారా నిరుపేదలకు అందుతున్న సేవలు అన్ని ఆగిపోతాయి. దీంతో ఎన్నో వేల కుటుంబాలు నష్టపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి విదేశీ నిధులు వచ్చేందుకు చర్యలు చేపట్టాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సూర్య ప్రతాప్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## రీసర్వే జరిగే గ్రామాలలో
# సంబంధిత ఆర్డీవోలు పర్యవేక్షణ
## జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి, (కదిలించే వార్త) మే 12: రీసర్వే జరిగే గ్రామాలలో సంబంధిత ఆర్డీవోలు పర్యవేక్షణ నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత ఆర్డీవోలతో, ఎమ్మార్వోలతో,, రీ సర్వే, అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయసారధి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత 32 గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెండో విడత ఏప్రిల్ నెల 23వ తేదీ నుంచి 23 గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వే కార్యక్రమం చేపట్టడం జరుగుతూ ఉందని తెలిపారు, రీ సర్వే జరిగే గ్రామాలలో సర్వే పనులు ఎలా జరుగుతున్నాయో సంబంధిత ఆర్డీవోలు పరిశీలించాలని తెలిపారు. రెవెన్యూ మరియు సర్వే బృందం టీంలుగా ఏర్పడి విజయవంతం చేయాలని తెలిపారు. ప్రజల నుండి అందిన సమస్యలను సొంత సమస్యగా భావించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం %ూ+=ూ% కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పిజిఆర్ఎస్ వచ్చిన వినతలను. సంబంధిత ఎమ్మార్వోలుఅర్జీదారుల అర్జీలు పరిష్కరించే టప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ఎండార్స్ మెంట్ వెయ్యాలని ఆయన సూచించారు. సక్రమంగా పరిష్కరించని వాటిని రెండు స్థాయిలలో ఆడిట్ జరిపి మరల రీ ఓపెన్ చేస్తారని పేర్కొన్నారు.

## శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.



నంద్యాల (కదిలించే వార్త) మే 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీశైలంలో వెలసిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం స్వామి, అమ్మవార్లను రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు, అధికారులు మంత్రి పయ్యావుల కేశవ్ కి తీర్థ ప్రసాదాలు, స్వామి, అమ్మవార్ల చిత్రపటం అందజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.

బాధితులకు చట్ట పరిధిలో న్యాయం చేయండి

పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు



(కదిలించే వార్త) మే 12: రాయచోటి, మే 12: అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి. విద్యాసాగర నాయుడు ఈ రోజు( సోమవారం) ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని ఎస్పీ గారు పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలను పోలీస్ శాఖకు స్వేచ్ఛగా తెలియజేయడానికి ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఉపయోగపడుతుందని, ఫిర్యాదులపై వేగంగా విచారణ జరిపి బాధితులకు చట్టపరంగా న్యాయం అందించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు.

# ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా చేపట్టాలి

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం

ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతగా పనిచేయాలి

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం, (కదిలించే వార్త) మే 12: జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉపాధి హామీ పథకంపై డ్వామా పిడి, ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీఎం, ఆయా శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఛాయాపురం గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ చేయడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రజలు తెలియజేయడం జరిగిందని, చెత్త సేకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి చాలా సీరియస్ గా ఉన్నారని, రాష్ట్రంలో పరిశుభ్రత, స్వచ్ఛతపై విప్లవం జరుగుతోందన్నారు. పంచాయతీ సెక్రటరీలు, ఈఓఆర్డీలు ఇంటింటి చెత్త సేకరణ ప్రతి గ్రామంలోనూ జరిగేలా బాధ్యత వహించాలన్నారు. గ్రామస్థాయి అధికారులను కంట్రోల్ లో పెట్టుకోవాలని, వారు ఖచ్చితంగా పని చేసేలా చూడాలని ఎంపీడీఓలను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా పనిచేయరాదని, ఇంటింటి నుంచి చెత్త సేకరణ చేయకపోతే కఠిన చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి చూపించాలని, కేటాయించిన లక్ష్యం మేరకు పనులను పూర్తి చేయాలన్నారు. సిసి రోడ్లు మే 15 నాటికి పూర్తి చేయాలని, బీటీ రోడ్లను ఈనెలాఖరుకు పూర్తిగా చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ ఏఈలు బీటీ రోడ్లకు సంబంధించిన పెండింగ్ గ్రౌండింగ్ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని, నిర్లక్ష్యం



వహించరాదన్నారు. సిసి డ్రైన్స్ కు సంబంధించి పురోగతి తక్కువగా ఉందని, వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. పల్లె వనాలు, నాడార్ పిట్స్, పెరేనియం ఫాడర్, 90 డేస్ హౌసింగ్, హైడెన్ సిటీ ప్లాంటేషన్, డైలీ లేబర్ టర్నవుట్, వేజ్ సీకర్స్, బడ్జెట్ టర్నవుట్, ఫారంపాండ్స్, పల్లె పుష్కరిణి- అమృత్ సరోవర్, మినీ అమృత్ సరోవర్, రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జల్ సంచాయ్ జన్ భాగీదరి, తదితర అంశాలకు సంబంధించి పెండింగ్ ను వెంటనే పూర్తిచేసి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఆరు ఫారంపాండ్స్ లను గ్రౌండ్ చేసి ఈనెలాఖరుకి పూర్తి చేయాలని ఆదేశించారు. డైలీ లేబర్ టర్నవుట్, వేజ్ సీకర్స్, బడ్జెట్ టర్నవుట్ కు సంబంధించి రోజువారీగా నివేదిక అందించాలన్నారు. వేసవికాలంలో పనులు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందని, తక్కువగా చేయరాదని, ఉపాధి పనులను అధికంగా చేపట్టాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీమ్ భాష, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హౌసింగ్ పిడి శైలజ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, పంచాయతీరాజ్ ఈఈ, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ ని మరింత బలోపేతం చేయాలి

అర్జీదారుడికి రసీదును వాట్సాప్ లో పంపించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.



అనంతపురం, (కదిలించే వార్త) మే 12: పిజిఆర్ఎస్ ని మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) సిబ్బంది, కలెక్టరేట్లో అర్జీలు రాసేవారు, ఆన్లైన్లో అప్లోడ్ చేసే సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీదారుడికి రసీదును వాట్సాప్ లో పంపించాలన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి అర్జీదారుడు అర్జీ ఇచ్చాక ఆన్లైన్లో రిజిస్టర్ చేసిన వెంటనే వారికి మెసేజ్ వెళ్తుండగా, అర్జీదారులందరికీ రసీదును వాట్సాప్ నంబర్ కు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీ రాసేటప్పుడు గతంలో పిటిషన్ ఇచ్చారా, దాని రసీదును తీసుకురావాలని, పాత పిటిషన్ ల అక్నాలెడ్జిమెంట్ కావాలని అడగాలన్నారు. ఇంతకుముందు ఇచ్చిన అర్జీకి సంబంధించిన రసీదు ముఖ్యమని అర్జీదారులకు తెలపాలని, రసీదు తీసుకువచ్చి చూపిస్తే పరిష్కారం చేస్తామని తెలియజేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీ రాసేటప్పుడు సమస్యను అర్జీరాసే సిబ్బంది అర్థం చేసుకోవాలన్నారు. మ్యూటేషన్లు కావాలి, సరిహద్దు చూపించాలి, పట్టాదారు పాస్ బుక్కులు కావాలి, చుక్కల భూములు తొలగించాలి, తదితర అన్ని ల్యాండ్ సేవలకు సంబంధించి సచివాలయాల్లో అందించే వివరాల జాబితా అర్జీలు రాసే సిబ్బందికి అందించాలని, దానిని వారందరూ చదువుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలు రాసేందుకు మరింత మంది సిబ్బందిని నియమించాలని, వారికి అవసరమైన ల్యాప్ టాప్ లను, ప్రింటర్లను ఏర్పాటు చేయాలన్నారు. విఐపి సూచనలు, లీగల్ సెక్షన్, సీఎం పిటిషన్లు, ఎన్హెచ్ఆర్సి, లోకాయుక్త, ఎస్సీ, ఎస్టీ కమిషన్, తదితర అర్జీలకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని, వాటిని పరిష్కారం చేయాలన్నారు. ఆయా అర్జీలను వ్యక్తిగతంగా పరిష్కరించాలని సూచించడం జరిగిందని, విఆర్ఓలు, తహసీల్దార్ లు గ్రామానికి వెళ్లారా, ఎలాంటి పరిష్కారం చేశారు అనేది ఫోటోగ్రఫీతో తెలియజేయాలన్నారు. పిజిఆర్ఎస్ సిటిజన్ యాప్ రిపోర్ట్ రోజువారిగా అందించాలన్నారు. పిజిఆర్ఎస్ పరిష్కారం పట్ల అధికారులు బాధ్యతగా పని చేయాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, సిపిఓ అశోక్ కుమార్, డిటిసి వీర్రాజు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి అధికారులు మండల కార్యాలయా లను పరిశీలించాలి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం హర్షనీయం :

సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ..

గార్లదిన్నె మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,ఐ.ఏ.ఎస్, మరియు సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ..



గార్లదిన్నె మండలం,(కదిలించే వార్త) మే 12: గార్లదిన్నె మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో గార్లదిన్నె మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని ప్రజల నుంచి 360 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా కేంద్రంతోపాటు నియోజకవర్గాలలో, మండలాల్లో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అందులో భాగంగా ఈ రోజున గార్లదిన్నె మండల పరిధిలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఏ మండలాల నుండి ఎక్కువ ఫిర్యాదులు జిల్లా కేంద్రానికి వస్తున్నాయో అనాలిసిస్ చేయగా అనంతపురం రూరల్, రాప్తాడు,గార్లదిన్నె లో ఎక్కువగా వస్తున్నాయని తెలుసుకొని అందులో భాగంగా ఈ రోజున గార్లదిన్నె నందు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజున దాదాపు 360 మంది అర్జీ దారులు అర్జీలను ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సింగనమల నియోజకవర్గ శాసనసభ్యులు బండారు శ్రావణ శ్రీ గారు, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఇందులో కొన్ని రిపీటెడ్ గా పిటిషన్ వస్తున్నాయని కొందరు నా దృష్టికి తేవడం జరిగిందని దీనిని దృష్టిలో ఉంచుకొని ఒక పిటిషన్ను నేనే స్వయంగా తీసుకొని వెళ్లి పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. అలాగే రిపీటెడ్ గా వస్తున్న అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు పరిశీలించి వాటిని పరిష్కరించాలని ఆ సమయంలో ఎవరి వైపు తప్పు ఉందో గ్రహించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రానికి ఎక్కువ సంఖ్యలో ఎక్కడి నుంచి అర్జీలు వస్తున్నాయో తెలుసుకొని ఆ మండలాల్లో తర్వాత జరగబోయే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పీపుల్స్ ఫస్ట్ (ప్రజలే ముందు) అని దృక్పథంతో జిల్లా యంత్రాంగం గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు పనిచేస్తున్నదని అన్నారు. జిల్లాలో రిపీటెడ్ గా భూమికి సంబంధించిన సమస్యలు, రీ సర్వే సంబంధించి సరిగా చేయడం లేదని, సర్వేర్ల సక్రమంగా పరిష్కరించలేదని, ఇంకా దాయాదుల మధ్య భూ సమస్యలు, కబ్జాల సమస్యలు తదితర సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. అలాగే అర్జీ దారులు ప్రతి ఒక్కరు కూడా అర్జీ ఇచ్చిన తర్వాత రసీదు తీసుకొని వెళ్లాలని అలాగే మళ్లీ వచ్చే సమయంలో మరో రసీదును వెంట తీసుకొని రావాలని అలా తీసుకొచ్చినచో వాటిని పరిశీలించుటకు సులభంగా ఉంటుందని అలాగే గతంలో అర్జీ పై అధికారులు ఎటువంటి




ఎండార్స్మెంట్ చేశారో తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు వీలవుతుందని తెలిపారు. అదేవిధంగా రైతులు కూడా సంపూర్ణమైన సమాచారాన్ని తెలపాలని అలా చేసినచో ఇరు వర్గాలను సమన్వయం



చేసి సమస్యను పరిష్కరించేందుకు వీలవుతుందని తెలిపారు. ఇలాంటి సమస్యలపై గ్రామ, క్షేత్రస్థాయి అధికారులపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని ఎక్కడైనా ఇలాంటి పొరపాట్లు జరిగిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయి అధికారులు అందరూ ఈ రోజున గార్లదిన్నె మండలంలో ఆయా శాఖలకు సంబంధించిన అర్జీలు వచ్చాయో వాటిని భోజన విరామం తర్వాత క్షేత్రస్థాయిలో వెళ్లి వాటిని పరిశీలించి పరిష్కరించాలని, అలాగే అర్జీలు రాని శాఖల జిల్లా అధికారులు మండల కేంద్రాలలోని తమ పరిధిలోని కార్యాలయాలను పరిశీలించి జిల్లా కేంద్రానికి చేరుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ.. ఈరోజు గార్లదిన్నె మండలంలో కలెక్టర్ గారి ఆధ్వర్యంలో మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటుచేయడం చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎక్కువ సంఖ్యలో ఏ మండలాల నుండి అర్జీలు వస్తున్నాయో గ్రహించి ఆ మండల కేంద్రంలో అధికారులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ఇది మంచి పరిణామం అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల ను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం పనిచేస్తున్నదని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితుల్లో ప్రజలందరూ బిక్కుబిక్కుమని బ్రతికిన పరిస్థితి అని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామస్థాయి, మండల, నియోజకవర్గ స్థాయిలలో,రెవెన్యూ సదస్సుల నుండి ప్రజా పరిష్కార వేదికలు ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నదని అన్నారు. గతం ప్రభుత్వంలో స్మశానవాటికలు, దేవాదాయ భూములు , పేద ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ భూములను ఆక్రమించుకునే పరిస్థితిని మనం చూసామని, వాటిని రీ ఎంక్వైరీ చేసి జాయింట్ కలెక్టర్ ఆర్డీఓ అధికారులతో పరిశీలించి పేద ప్రజలకు సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని అన్నారు. దాదాపు 360 వరకు అర్జీలు వాటిలో రెవిన్యూ సమస్యలు, నీటి సమస్యలు, అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల పంట నష్టపోయిన రైతుల నుండి, విద్యుత్ సమస్యలపై ఎక్కువగా వచ్చాయని వాటిలో ఇప్పటికిప్పుడు పరిష్కరించే సమస్యలను జిల్లా కలెక్టర్ ద్వారా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగిందని అన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అమర జవాన్ అగ్ని వీర్ మూడే మురళి నాయక్ గారికి ఘన నివాళి

ఆపరేషన్ సింధూర్ లో భాగంగా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర జవాన్ అగ్ని వీర్ మూడే మురళి నాయక్ , కల్లి తాండ, గోరంట్ల మండల్, సత్యసాయి జిల్లా వారి ఆత్మ శాంతి కి వారి గౌరవార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి,డిఆర్ఓ ఏ.మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్,తిప్పేనాయక్, మల్లికార్జున, ఆర్డీఓ కేశవ నాయుడు,జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పే నాయక్, రామ్మోహన్,మల్లికార్జున,ఆర్డీవో కేశవ నాయుడు, డిపిఓ నాగరాజు నాయుడు,వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ,జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఈఓ ప్రసాద్ బాబు,డ్వామా పిడి సలిం భాష,

**డిటిసి వీర్రాజు, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్,**

డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి,మార్కెటింగ్ యాడ్ పిడి సత్యనారాయణ చౌదరి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, హౌసింగ్ పిడి శైలజ,బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, డీసీఓ అరుణకుమారి, హార్టికల్చర్ డి డి ఫిరోజ్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, గార్లదిన్నె తహసీల్దార్ ఈరమ్మ, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# థ్యాంక్యూ సీఎం సార్..

- పాస్టర్ల గౌరవ వేతనం జమ చేసినందుకు హర్షం వ్యక్తం
- సీఎం చంద్రబాబును కలిసిన పాస్టర్లు
- క్రైస్తవులకు అండగా నలిచిన సీఎం చంద్రబాబు
- క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు



అనంతపురం, **(కదిలించే వార్త) మే 12:** రాష్ట్రంలో పెండిరగ్‌లో ఉన్న 7 నెలల పాస్టర్ల గౌరవ వేతనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం పాస్టర్ల అకౌంట్లలోకి జమ చేశారు. పాస్టర్ల గౌరవ వేతనాన్ని జమ చేసినందుకు గాను పాస్టర్లు సీఎం చంద్రబాబు సోమవారం కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు మాట్లాడుతూ.. సోమవారం సీఎంఓ కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8427 మంది పాస్టర్లకి 7 నెలల గౌరవ వేతనం (ఒక్కొక్కరికి రూ.35వేలు) పాస్టర్ల అకౌంట్‌లో జమచేశారన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు క్రైస్తవులకు అండగా ఉంటుందని, టీడీపీ అధికారంలో ఉంటేనే క్రైస్తవులు బాగుపడతారన్నారు. తెలుగుదేశం పార్టీ క్రైస్తవుల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, గత సంవత్సరం జూల్కె నుండి నవంబర్ వరకు అందాల్సిన 7 నెలల గౌరవ వేతనాన్ని పాస్టర్ల అకౌంట్ లోకి జమ చేయడం ఆనందంగా ఉందని తెలియజేశారు. రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిలో భాగంగానే క్రైస్తవులు అభివృద్ధి చెందాలని ఆలోచనతో అన్ని విధాలుగా క్రైస్తవులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. క్రైస్తవులందరూ సీఎం చంద్రబాబు నాయుడు ఎల్లకాలం సంతోషంగా ఉండాలని ప్రార్థన చేయాలని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పాస్టర్స్ కలసి కృతజ్ఞతలు తెలిపారు. కొత్త వారికి కూడ అవకాశం ఇవ్వాలని స్వామి దాసు కోరారు. ఇందుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి, త్వరలోనే వారికి కూడా గౌరవ వేతనం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి డివిజన్ ల్ చేర్మెన్ మోహన్ రావు, ఐపీసీ పాస్టర్ ప్రవీణ్ కుమార్, బాప్టిస్ట్ చర్చి పాస్టర్ పుష్పరాజ్, లీగల్ సెల్ చాట్ల రాజ శేఖర్, సీఎస్ఐ చర్చి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు.

# 500 రూపాయల జరిమానా..

రాజంపేట 3 వ ఏ.డి.జె కోర్టు తీర్పు వెలువరింపు.

గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం.



అన్నమయ్య జిల్లా **(కదిలించే వార్త) మే 12:** అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు పర్యవేక్షణలో జిల్లా పోలీసులు హత్య కేసు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు. రాజంపేట సబ్ డివిజన్ మన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారాంపురం హరిజనవాడకు చెందిన రాజబోయిన గంగయ్య తండ్రి పెంచలయ్య (వయసు 50 సంవత్సరాలు) అను అతను తన భార్య అయిన రాజబోయిన వరమ్మ మీద అనుమానంతో 30/5/2023 వ తేదీన తన భార్య వరమ్మ మంచం మీద పడుకొని నిద్రిస్తూ ఉండగా సుమారు రాత్రి 11 గంటల సమయంలో ముద్దాయి పార తీసుకొని తన భార్య వరమ్మ తలపై కొట్టి చంపినట్లు, మృతురాలి తల్లి గెద్దె లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అప్పటి మన్నూరు యస్ఐ యం. భక్తవత్సలం గారు 31/5/2023 వ తేదీన మన్నూరు ప్రకారం కేసు నమోదు చేశారు. అప్పటి రాజంపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.పుల్లయ్య గారు సాక్షులను విచారించి, సాక్షాదారాలను సేకరించి, దర్యాప్తు చేసి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. సదరు నివేదికను రాజంపేట 3వ ఏ.డి.జె కోర్టు మన్నూరు గా స్వీకరించి విచారణ జరిపి సదరు ముద్దాయికి శిక్ష విధించారు.

### ముద్దాయి వివరాలు

1.రాజబోయిన గంగయ్య, తండ్రి పెంచలయ్య, (వయసు 50 సంవత్సరాలు) సీతారాంపురం హరిజనవాడ గ్రామం. రాజంపేట మండలం అన్నమయ్య జిల్లా. అన్ని కోణాల్లో విచారించిన రాజంపేట ఏడిజె కోర్టు జిల్లా అడిషనల్ న్యాయమూర్తి శ్రీ.యస్. ప్రవీణ్ కుమార్ పైన తెలిపిన ముద్దాయికి "జీవిత ఖైదు" మరియూ 500 రూపాయల జరిమానా విధిస్తూ నేడు తీర్పు వెలువరించారు. ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ.యస్. జిలానీ బాషా గారిని, అప్పటి దర్యాప్తు పోలీసు అధికారులను. సాక్ష్యులను సమయానికి కోర్టుకు పరిచిన, కోర్టు కానిస్టేబుల్ (పిసి.2858) ఏ.ఆంజనేయులు ని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ. వి.విద్యాసాగర్ నాయుడు ఐపియస్ అభినందించారు. హత్య చేసిన ముద్దాయికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపియస్ పేర్కొన్నారు.

# రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఈ ఎఫ్) నియామకాలు



అనంతపురం అర్బన్,**(కదిలించే వార్త) మే 12:** అనంతపురం జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ భవనం నందు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఎఫ్) జాతీయ కోఆర్డినేటర్ జి నాగభూషణం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ మరియు జిల్లా అధ్యక్షులు టి రాజా రమేష్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాఘవేంద్రరావు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్ మహేష్ నాయక్ ని కొత్తగా నియామక పత్రాలు అందించి, నియామకాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్లు జి శ్రీనివాసులు ఎం ఓబులేషు మావిటి శ్రీరాములు బి ఉమాశంకర్ బి రాజశేఖర్ మర్రి స్వామి ఆర్ మల్లికార్జున రాయలసీమ కోకన్వీనర్లు డి వరదరాజులు ఏ నాగభూషణం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పళ్ళ శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు



అనంతపురం **(కదిలించే వార్త) మే 12:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు శ్రీ పల్లా శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పళ్ళ శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి .ఆలం నరస నాయుడు అనంతపురం జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జి శ్రీధర్ చౌదరి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి కురుబసాధికారిక రాష్ట్ర కమిటీ సభ్యులు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో

ప్రజల 172 నుంచి అర్జీలు స్వీకరించాం

లక్ష్యాలకు అనుగుణంగా అధికారుల పని చేయాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, **(కదిలించే వార్త) మే 12:** ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని %ూ+=ూ% అమలలో భాగంగా సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి172 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి,పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలు అధికారులు, మరియు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులురాష్ట్ర స్థాయి ల శిక్షణ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మే 14, 2025న కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని , జిల్లాస్థాయి అధికారులు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు పాల్గొనాలి. మండల స్థాయి అధికారులందరూ మీ మండల స్థాయిలో జరిగే శిక్షణకు హాజరు కావాలి. అన్ని శాఖల ప్రధాన హెచ్ ఓ డి లు నెలవారీ కార్యాచరణ ప్రణాళిక నివేదికలు నిర్దేశించినలక్ష్యాలనుఅధిగమించాలి అని అధికారులు ఆదేశించారు. జూన్ 5వ తేదీన జిల్లా అంతట అన్ని ప్రదేశాలలో విరివిగా మొక్కలు నాటాలి అందుకు ఎన్ని మొక్కలు అవసరము నివేదికలను డీఎఫ్ఓ వారికి రేపటిలోపులు అందజేయాలని ఆదేశించారు. ఈనెల మూడో శనివారం నందుఈ నెల స్వచ్ఛ ఆంధ్ర థీమ్ భావన వేడిని తగ్గించండి. అనే కార్యక్రమం పై విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు మీ మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తున్నారు వాటిని పరిశీలించాలని తెలిపారు, జిల్లాలో ఎక్కడ కూడా అతిసారా వ్యాధి ప్రభలవకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని వైద్య అధికారులను ఆదేశించారు. విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతులను, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతలు 1. ఎన్ పి కుంట మండలం, మల్లీ మీద పల్లి, కుంట్లపల్లి శివరామప్ప అనే నేను ధనియానిచెరు గ్రామపంచాయతీలో సర్వే నెంబర్ 16 లో మొత్తం విస్తీర్ణం 2.82 సెంట్లు భూమి నాకు కలదు గతంలో పాస్ పుస్తకం మంజూరు చేశారు. ప్రస్తుత ఆన్లైన్ లో 2.02 సెంట్లు కలదు. మా భూమిని సక్రమంగా సర్వే నిర్వహించి పాస్ పుస్తకం మంజూరు చేయవలసిందిగా వినతుల మాకు రావలసిన భూమిని పాస్ బుక్ నందు నమోదు చేయాలని వినతులు అందజేశారు. 2. తనకల్లు మండలం గుర్రం బైలు గ్రామపంచాయతీ బాబే నాయక్ తండాలో బి కొండపు నాయక్ అని నేను సర్వే నంబర్ 332,371, రెండు ఎకరాల 43 సెంట్లు డి పట్టా మంజూరు చేయడం జరిగింది. వన్ బీ చేయవలసిందిగా వినతులు అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను ˇమర్పించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు , పశుసంవర్ధక శాఖ జెడి సుభదాస్, సెరికల్చర్ %జీణ% పద్మావతి,%ూూవీూ సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి,%ణజనూ% తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివ రంగ ప్రసాద్, డీఎఫ్ఓ చక్రపాణి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, డిఇఓ క్రిష్టప్ప, సమత, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, జోనల్ మేనేజర్ శ్రీమతి సోనీ సహాని, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం , జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, ఉమ్మడి జిల్లా వెంకటసుబ్బయ్య, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్ శాఖాధికారి రామకృష్ణ, క్రీడల శాఖ అధికారి ఉదయ భాస్కర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిందితులకు పక్కాగా శిక్షలు పడాలంటే నేర స్థలంలో శాస్త్రీయ పద్ధతిలో ఆధారాలు సేకరించడమే ముఖ్యం

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో " ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ " పై ఒకరోజు వర్క్ షాప్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు అధికారుల అవగాహనకు ఫోరెన్సిక్ నిపుణులచే ఒక్క రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు

నేరస్తుల శాస్త్రీయ గుర్తింపు కోసం నేర స్థలంలో ఆధారాల సేకరణ, వాటి ప్యాకేజింగ్, భద్రతా ప్రమాణాలు, సిరాలజీ, డీఎన్ఏ, టాక్సికాలజీ, సైబర్ ఫోరెన్సిక్స్ వంటి విభాగాల్లో సమగ్ర అవగాహన కల్పించారు.

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ప్రసంగం :

అనంతపురం **(కదిలించే వార్త) మే 12:** టెక్నాలజీ ఊపందుకున్న ప్రస్తుత పరిస్థితుల్లో కేసుల దర్యాప్తును తప్పుదోవ పట్టించడానికి నేరస్తులు కొత్త కొత్త పద్ధతులను ఉపయోగిస్తున్నారన్నారు. అటువంటి వారిని సమర్థవంతంగా పట్టుకుని చట్టం ద్వారా శిక్షలు వేయించాలంటే పోలీసు అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని దర్యాప్తు పద్ధతులపై లోతైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫోరెన్సిక్ శిక్షణ వల్ల ఆధారాల విలువలపై స్పష్టత కలిగి, నేర విచారణను బలపర్చే శక్తి లభిస్తుంది అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం జిల్లాలో నేర విచారణ ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా నిందితులకు శిక్షలు... బాధితులకు న్యాయం జరగడం వల్ల ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించే దిశగా మైలురాయిగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ గారు అభిప్రాయపడ్డారు.





### ఫోరెన్సిక్ నిపుణులచే అవగాహన-శిక్షణ :

నేర స్థలం నుండి ఆధారాలను సేకరించడం, వాటిని ప్యాకింగు చేయడం, సిరాలజీ, ఫోరెన్సిక్ ఫిజిక్స్, డి.ఎన్.ఎ., టాక్సికాలజీ, రసాయన, నార్కోటిక్, సైబర్, ఆడియో, వీడియో పరీక్షలకు పంపడంలో మెలకువలను ఫోరెన్సిక్ నిపుణులు దర్యాప్తు అధికారులకు వివరించారు. నేర స్థలం నుండి రక్త నమూనాలను, సెమన్, వెంట్రుకలు, ఉమ్ము, పాదముద్రలు, వేలిముద్రలు సేకరించడం... మత్తు పదార్థాలు, మానవ అవయవాలు, విష పదార్థాలు, సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల్లో ఆడియోలు, వీడియోలను, మెమరీ కార్డులు, హార్డ్ డిస్క్ లను భద్రపర్చి, ఫోరెన్సిక్ ల్యాబ్లలకు పంపడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఫోరెన్సిక్ నిపుణులు తెలియజేశారు.

### కీలక కేసుల ఛేదింపులో పాటించాల్సిన పద్ధతులపై సమగ్రచర్చ :

హత్యలు, అత్యాచారాలు, అనుమానాస్పద మరణాలు, రోడ్డు ప్రమాదాలు, విష పదార్థాలు, ప్రేలుడు పదార్థాలు వంటి ముఖ్యమైన కేసుల దర్యాప్తులో భౌతిక ఆధారాల సేకరణ, వాటిని ప్రాసెస్ చేసే విధానం మరియు దర్యాప్తు అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టవలసిన అంశాలపై ఈ వర్క్‌షాప్‌లో ఫోరెన్సిక్ నిపుణుల సహకారంతో సమగ్రంగా చర్చించారు. నేర స్థలంలో లభించిన వివిధ రకాల భౌతిక సాక్ష్యాధారాలను ఎలా ప్యాకింగ్ చేయాలి, ఏ వస్తువులను ఏ విధంగా భద్రపరచాలి అనే విషయాలపై అధికారులు నిపుణుల నుండి విలువైన సలహాలు మరియు సూచనలు పొందారు.

### దర్యాప్తు సమయంలో ఎదురయ్యే సందేహాలపై నివృత్తి

ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధికారులు, దర్యాప్తు సమయంలో వారికి ఎదురయ్యే సందేహాలను నిపుణులతో నివృత్తి చేసుకున్నారు. తద్వారా కేసుల విచారణను మరింత బలమైన ఆధారాలతో మరియు న్యాయమైన మార్గంలో ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన అవగాహనను పొందారు. అనంతపురం అసిస్టెంట్ డైరెక్టర్ రాజా రంగనాథరెడ్డి, ఫోరెన్సిక్ సైంటిఫిక్ ఆఫీసర్ సుధారాణి, సైంటిఫిక్ అసిస్టెంట్స్ మురళీ, వెంకటేశ్వరరావులు విలువైన సలహాలు/ సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, డీఎస్పీలు శ్రీనివాసరావు, రవికుమార్, వెంకటేశులు, సూర్య నారాయణరెడ్డి, జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, సైబర్ విభాగం, ఐటి కోర్ టీం, ఫింగర్ ప్రింట్స్ అధికారులు %ు% సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ పర్యటన/కార్యక్రమ వివరాలు:





అనంతపురం **(కదిలించే వార్త) మే 12:** అనంతపురము రూరల్ మండలం, ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ పాలవేరు వీర నాగమ్మవారి మహోత్సవాలలో ఉమ్మడి అనంత పురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు సావిత్రి శ్రీనివాసులు , వైస్ ప్రెసిడెంట్ శ రమాదేవి భాస్కర్ , వార్డు సభ్యులు శ్రీ అంజి గారు, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ఆనందప్ప ,పార్టీ శ్రేణులు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# గంజి నీలిమ కు డాక్టర్ రేట్ ప్రధానం



అనంతపురం, **(కదిలించే వార్త) మే 12:** గంజి నీలిమకు ఫార్మా డీ లో పరిశోధనలకు గాను డాక్టరేట్ ప్రధానం చేశారు. జె ఎస్ ఎస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ మైసూర్ అసోసియేట్ ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ సవిత పర్యవేక్షణలో ఎవల్యూషన్ ఆఫ్ ఫార్మా సూటికల్ కేర్ సర్వీసెస్ ఇన్ క్రిటికల్ హాస్పిటల్ బేస్డ్ ఇంటర్వెన్షనల్ స్టడీ అన్న అంశంపై పరిశోధనలకు గాను డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టర్ నీలిమ అసోసియేట్ ప్రొఫెసర్ గా రాఘవేంద్ర ఫార్మసీ కళాశాలలో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలిమ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం, తన భర్త సహకారంతో పీహెచ్డీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఫార్మాడి రంగంలో మరిన్ని మెరుగైన పరిశోధనలు చేసి తక్కువ ధరకే పేదలకు మందులు అందించాలన్న లక్ష్యంతో కృషి చేస్తామన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయం కార్యక్రమానికి 68 పిటీషన్లు

జిల్లా ఎస్పీ ఆదేశాలతో అదనపు ఎస్పీ నిర్వహణ



అనంతపురం,**(కదిలించే వార్త) మే 12:** అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమానికి 68 పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోండి మంత్రి సవిత




పెనుగొండ **(కదిలించే వార్త) మే 12:** పెనుకొండ : నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని మంత్రి సవితమ్మ అన్నారు. రేపు పెనుకొండ లోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో మెగా జాబ్ మేళాను ప్రారంభిస్తున్నామన్నామని . నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. ఈ జాబ్ మేళాలో 60 కంపెనీలో పాల్గొని దాదాపు2000 మందికి కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. మెగా జాబ్ మేళాలో ఫ్లిప్ కార్ట్, హెటేరో డ్రగ్స్ కియా మోటార్స్, ముతూట్ ఫైనాన్స్, టెక్నాలజీస్, అపోలో ఫార్మసీ, లాంటి 50 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 50 వేల వరకు జీతం ఉంటుందని సవితమ్మ తెలిపారు.

# అరుణాచలంలో అనంత అరుణగిరి హారతి ప్రారంభం

## పరమ పవిత్రమైనటువంటి అరుణాచలం లో ఒక చారిత్రాత్మక ఘట్టానికి నాంది పలికింది సాయి ట్రస్ట్



అనంతపురం, **(కదిలించే వార్త) మే 12:** వివరాల్లోకి వెళితే ప్రతి నదికి ముఖ్యంగా గంగానదికి ప్రతిరోజు గంగా హారతి చేయడం మన అందరికీ తెలిసిన విషయమే. అదేవిధంగా నాలుగు యుగాలలో ఉన్నటువంటి అరుణగిరికి హారతి చేయాలన్నది సంకల్పించిన సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ ఈ చారిత్రాత్మక ఘట్టానికి ఘట్టానికి నాంది పలికారు ఇకనుండి ప్రతి సోమవారం పౌర్ణమి మాస శివరాత్రి రోజులలో వరుణలింగానికి సమీపంలో ఈ యొక్క హారతిని నిర్వహిస్తామని ఈ కార్యక్రమం ఈనెల 11వ తేదీ మరియు 12వ తేదీ చిత్ర పౌర్ణమి రోజు ప్రారంభించామని అరుణాచలంలో చరిత్రలోనే ఇది ఒక గొప్ప ఘట్టమని ఈ సేవలో పాల్గొని వారు పాల్గొనదలచిన వారు డాక్టర్ విజయసాయి కుమార్ ప్రెసిడెంట్ సాయి ట్రస్ట్ 9848345520 లేదా9848345520 లో సంప్రదించవలసిందిగా కోరుచున్నాను. ఈ కార్యక్రమం శ్రీ సత్యనారాయణ శర్మ దేవాలయ వేద పఠనం వారిచే నిర్వహించబడుతుంది అని సహిత అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్ ప్రవీణ్ సత్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ (యం.యల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం ప్రధానద్వారం నందు మొదటి పట్టణం సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ పై చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించారు



అనంతపురం అర్బన్,**(కదిలించే వార్త) మే 12:** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురము మొదటి పట్టణ సీఐ శ్రీ రాజేంద్రనాథ్ యాదవ్ బాధ్యతారహిత, ప్రజావిరుద్ధ, చట్టవిరుద్ధ ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ యస్ పి కీ ఫిర్యాదు చేయడం జరిగింది ఆయన ప్రజల పట్ల నిర్లక్ష్యంగా, బెదిరింపు ధోరణితో, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా, సివిల్ కేసులు, కుటుంబ సంబంధిత సమస్యలు వంటి అంశాలు కోర్టు పరిధిలో పరిష్కరించవలసినవి అయినా, సదరు సీఐ వాటిని పోలీసు స్టేషన్‌లోకి తీసుకొని, ఇరు పక్షాలపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా వివాదాలను "తానే తీర్చేస్తున్నట్లు" ప్రవర్తిస్తున్నారు. ఇది చట్టపరంగా అన్యాయమయినదే కాకుండా, పోలీసు వ్యవస్థ అధికారాన్ని దుర్వినియోగం చేయడమే. ఇది ప్రజల న్యాయ పరిరక్షణ హక్కును దెబ్బతీసే చర్య. ఇది కాకుండా, మా పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు శ్రీ వలి పట్ల సీఐ ప్రవర్తన పూర్తిగా అప్రజాస్వామికమైనది. ఆయన్ని బెదిరించడమే కాకుండా, స్వయంగా కొట్టడానికి వెళ్లిన చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇది ఒక నాయకుని హక్కుల మీద నేరంగా జరిగే దాడి వలెతే. కాబట్టి సీఐ రాజేంద్ర యాదవ్ పై తక్షణ క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోవాలి ఆయన నిర్వహించిన చట్టవిరుద్ధమైన "సివిల్ కేసుల పరిష్కారాలు" గురించి విచారణ జరిపించి, బాధితులకు న్యాయం చేయాలి వలి మీద జరిగిన బెదిరింపు, దాడి చర్యపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి విచారణ పూర్తయ్యేంతవరకు సదరు అధికారిని విధుల నుంచి తప్పించాలి లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తాము అని హెచ్చరించి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ (యమ్. యల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి టి.యస్. వలి, రాష్ట్ర నాయకులు వేమన, జిల్లా నాయకులు పరశురాముడు, వినోద్ కుమార్,షాష వలి, రాము, ఐసా జిల్లా అధ్యక్షుడు శివ కుమార్, జిల్లా కార్యదర్శి బలకృష్ణ, నాయకులు భీమేష్, ప్యారి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటీని కాపాడడంలో మా పాత్ర తప్పక ఉంటుంది

## రిలే నిరాహార దీక్షలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) మే 12:** సుదీర్ఘ కాలం పాటు పేద ప్రజలకు సేవలు చేసిన ఆర్డీటీని కాపాడుకోవడంలో మా పాత్ర కూడా తప్పక ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ఆర్డీటీకి విదేశాల నుండి నిధులు నిలుపుదలను నిరసిస్తూ అఖిలపక్ష కమిటీ జేఏసీ కన్వీనర్ సాకే హరి ఆధ్వర్యంలో ఎనిమిదో రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలకు జిల్లా కలెక్టర్ విచ్చేసి కన్వీనర్ సాకే హరికు నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరిమింపజేయాలని కోరారు.అనంతరం కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నత కోసం పనిచేసిన ఆర్డీటీ ని మెజార్టీ ప్రజలు కావాలని కోరుకోవడంలో తప్పు లేదన్నారు.గతంలో ఆర్డీటీ పేద ప్రజలకు సేవలందించిందో అదే తరహాలో కొనసాగడానికి ఈమధ్య ముఖ్యమంత్రి పర్యటనలో ఇదే విషయం తెలియజేశానని అలాగే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అఖిలపక్ష కమిటీ జేఏసీ నాయకులు కేపీ రాజు.కోట్ల గంగాధర్.కృష్ణారెడ్డి. ఓబులేసు.సుగామంచి శ్రీనివాసులు.టీపి రామన్నలు మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ పై నమ్మకముందని ఆర్డీటీ ఎటువంటి అడ్డంకులు ఆంక్షలు లేకుండా చేస్తూ తిరిగి ప్రజలకు అన్ని రకాల సేవలు కొనసాగించే విధంగా చొరవ చూపుతామన్న కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. లేనిపక్షంలో సేవ్ ఆర్డీటీ ఉద్యమాన్ని ఎలా ముందుకు తీసుకుపోవాలని అంశంపై అన్ని రాజకీయ వామపక్ష పార్టీలను కుల,ప్రజా సంఘాలను అభ్యుదయ,ప్రజాసామికవాదులను ఆర్డీటీ శ్రేయోభిలాషులను ఐక్యం చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు.దీక్షలకు మద్దతుగా జిల్లా రచయితల సంఘం. కొత్తపల్లి సురేష్ బాబు. డిస్కవరీ అనిల్.రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్.ఆర్ నారాయణ నాయక్. ఎస్సీ.ఎస్టీ పరిరక్షణ సమితి బండారు కుళ్లాయప్ప. ఎమ్మార్పీఎస్ తూముచెర్ల నరసింహులు.దివ్యాంగుల హక్కుల పోరాట సమితి షఫీ.సమాచార హక్కు చట్టం ఒన్నూరప్ప హరినాథ్ రెడ్డి.ఐసా వేమన.భూ పోరాటాల ఉద్యమ నాయకుడు గోపాలకృష్ణ. కళాకారులు తరిమెల రాజు బృందం తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో శాంతి ర్యాలీ





అనంతపురం **(కదిలించే వార్త) మే 12:** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో శాంతి ర్యాలీ... వీర జవాన్ మురళీ నాయక్ ఆత్మ శాంతి కోసం అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అన్ని రాజకీయ పార్టీ నాయకులు,ప్రజాసంఘాల నాయకులు, అనంతపురం పట్టణ ప్రజలతో పాటు అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి పాల్గొన్నారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి వీర మరణం పొందిన భారత జవాన్ శ్రీ మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి పార్థిస్తున్నాము.

# విశాఖపట్నంలో లైబ్రరీ హాలలో ప్రసంగిస్తున్న ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట శ్రీరాములు



విశాఖపట్నం **(కదిలించే వార్త) మే 12:** విశాఖపట్నంలో లైబ్రరీ హాలలో ప్రసంగిస్తున్న ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట శ్రీరాములు మే 11 వ తారీకుప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే వారందరికీ లేబర్ యాక్ట్ ప్రకారంగా బ్యాంకుల ద్వారా జీతాలు ఇవ్వాలని ఇవి విద్య వైద్యకు పెద్దపీట వేసి పేదలందరికీ ఉచితంగా చదువులు వైద్యము అందించాలని రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు అన్ని రకాలుగా అండగా ఉండాల్సిందే అని అమరావతి రాజధానితో పాటు కోస్తాంధ్ర రాయలసీమ జిల్లాలలో ప్రైవేట్ ప్రైవేట్ పరిశ్రమలు ఏర్పాటు చేసి 90 శాతం జనాభా కు అనుకూలమైన పరిపాలన తీసుకురావాలని ఈ పోరాటాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సమక్షంలో దేశవ్యాప్తంగా సమగ్ర కులగన చేస్తామని ఇచ్చిన మాట త్వరగా కార్య చరణ అన్ని రాష్ట్రాల్లో జనాభా లెక్కలు తేల్చాలని, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రజా రక్షణ సమితి ద్వారా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాములు ఆంధ్ర ప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , గోగుల ఆంజనేయులు, రమేష్ బాబు, సాకే ఆదినారాయణ, రాష్ట్ర మహిళా నాయకురాలు దేవి మరియు ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ పోరాటం కొనసాగిస్తుంది. ఇట్లు ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ.

# లేబర్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్మన్ గా నియమితులైన వెంకట శివుడు యాదవ్ కి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసిన



## ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీ నరసింహులు

అనంతపురం అర్బన్,**(కదిలించే వార్త) మే 12:** లేబర్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్మన్ గా నియమితులైన వెంకట శివుడు యాదవ్ కి తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీ నరసింహులు.

# ఎడిసిసి ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి కి సన్మానించిన

## ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీ నరసింహులు, టి.ఎన్.టి.యు.సి జిల్లా ఉపాధ్యక్షులు నిట్టూరు శివాజీ



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) మే 12:** ఎడిసిసి ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి కి తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీ నరసింహులు, టి.ఎన్.టి.యు.సి జిల్లా ఉపాధ్యక్షులు నిట్టూరు శివాజీ.

# పెండింగ్ భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన పంపించాలి

## జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం**(కదిలించే వార్త) మే 12:** వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ ఉన్న భూసేకరణకు చెందిన ప్రతిపాదనలు త్వరితగతిన పంపించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ఎన్.హెచ్-544డి, 67, 150, ఆయా ప్రాజెక్టులకు భూ సేకరణ, భూబదలాయింపు అంశాలపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.హెచ్-544డి, 67, 150, రైల్వేలు, ఇతర ప్రాధాన్యత ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ, భూబదలాయింపుపై ఆర్డీఓలు, తహసీల్దార్ లు, ఎన్.హెచ్ అధికారులు పెండింగ్ ప్రతిపాదనలను వేగంగా పంపించాలన్నారు. ఆయా ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యతగా పనులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఎన్.హెచ్ పిడి తరుణ్ కుమార్, కలెక్టరేట్ ఈ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉండాలనే క్షేత్ర స్థాయిలో కమిటీలు ఏర్పాటు



అమడుగురు **(కదిలించే వార్త) మే 12:** అమడగూరు ఓడి చెరువు మండల కేంద్రంలో టిడిపి కార్యకర్తలతో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడారు. ఏపీ అభివృద్ధికి చంద్రబాబు నాయుడు గారు దశా దిశా కలిగిన ముఖ్యమంత్రి అని కొనియాడారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అందుకు క్షేత్ర స్థాయిలో టిడిపి నిర్మాణం పటిష్టం చేసుకుంటే స్థానిక ఎన్నికల్లో గెలువు సాధ్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ సర్పంచ్ జడ్పిటిసి స్థానాలను సులువుగా గెలవాలంటే క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలన్నారు. త్వరగా కమిటీలు పూర్తయితే జిల్లా రాష్ట్రస్థాయి కమిటీలు కూడా పూర్తవుతాయన్నారు. టిడిపి బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.



# దరూరు పుల్లయ్య మృతికి అనంత సంతాపం



అనంతపురం, **(కదిలించే వార్త) మే 12:** అనంతపురం మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య మృతికి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. సోమవారం బళ్లారిలో దరూరు పుల్లయ్య అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన దరూరు పుల్లయ్య మరణం జిల్లాకు తీరనిలోటని తెలిపారు. హంద్రీనీవా జల సాధన కోసం దరూరు పుల్లయ్య కృషి చేశారని పేర్కొన్నారు. రాయలసీమలో సాగు, తాగునీటి కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో దరూరు పుల్లయ్య కీలకంగా వ్యవహరించారని, పార్లమెంట్ స్థాయిలో గళమెత్తారని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లాలో పోలీసులు నేరాల నియంత్రణే లక్ష్యంగా క్రైమ్ ప్రోన్ ఏరియాల పై డ్రోన్ కెమెరాలతో నిఘా వేశారు





అనంతపురం, **(కదిలించే వార్త) మే 12:** ఆయా సబ్ డివిజనల్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో సంబంధిత ల సమక్షంలో డ్రోన్ల ద్వారా శివారు ప్రాంతాలు, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా డ్రోన్ల ద్వారా పరిశీలించారు. పట్టణాల సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డు కట్టు వేస్తున్న పోలీసులు. పేకాట, చైన్ స్నాచింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం/గంజాయి సేవించే వారిపై నిఘా వేసి చర్యలు తీసుకుంటున్నారు అంతేకాకుండా... ఎన్ఫోర్స్మెంటు వర్క్ లో భాగంగా ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లను గుర్తించి ఫైన్లు విధిస్తున్నారు

# మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి విస్తృతంగా పర్యటన





ఒడిసి **(కదిలించే వార్త) మే 12:**ఓడిసి మండలం తంగేడుగొండ గ్రామంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఎస్సీ కాలనీ చెందిన రామప్ప అనారోగ్య కారణంగా నెల కిందట మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాజీ సర్పంచ్ చిన్నప్పయ్య కాలు విరిగి ఆపరేషన్ జరగడంతో అతడిని పరామర్శించారు. కొండకుమర్ల రమణ కు హార్ట్ సర్జరీ జరగడంతో అతడిని, గుండె సమస్యతో బాధపడుతున్న రంగప్ప కుటుంబాలని పరామర్శించి ఆయా కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# శ్రీసంగమేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.





పుట్టపర్తి **(కదిలించే వార్త) మే 12:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : కొత్తచెరువు మండల కేంద్రంలో వెలసినటువంటి శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.

# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి , పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి **(కదిలించే వార్త) మే 12:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 19వ వార్డులో సతీష్ నాయక్, నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి , పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులకు భారీ దెబ్బ



రాయ్‌పూర్, మే 12: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సోమవారం జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ జిల్లా సరిహద్దుల్లో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో బీజాపూర్ అటవీ ప్రాంతంలో పోలీసులతోపాటు భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలు తారసపడడంతో.. మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారు. దీంతో భద్రతా బలగాలు సైతం వెంటనే స్పందించి కాల్పులు ప్రారంభించాయి. దీంతో ఇరు వైపులా కొన్ని గంటల పాటు హోరా హోరీగా కాల్పులు జరిగాయి. అనంతరం మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. దాంతో భద్రతా బలగాలు పరిసర ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టాయి. అందులోభాగంగా ఆ ప్రాంతంలో 20 మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు కనుగొన్నాయి. అయితే పలువురు మావోయిస్టులు పారిపోయినట్లు భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ఆ క్రమంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని గడ్చిరోలి జిల్లాలో మవోయిస్టులకు చెందిన ఆయుధాలను పోలీసులు భారీగా స్వాధీనం చేసుకున్నారు. ఇంకోవైపు ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్ కౌంటర్‌లో 20 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులు నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా ఆపరేషన్ కగార్‌ను చేపట్టింది. ఆ క్రమంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గడ్‌లో వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసింది. దీంతో భద్రతా బలగాలకు వరుసగా కూబింగ్ నిర్వహిస్తోంది. దాంతో సదరు రాష్ట్రంలో వరుసగా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టులు.. భారీగా తమ సహచరులను కోల్పోయారు. మావోయిస్టులు లొంగిపోవాలంటూ కేంద్రం పిలుపు నిచ్చింది. తద్వారా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారికి పిలుపు నిచ్చింది. దీంతో పలువురు మావోయిస్టులు ఇప్పటికే పోలీసులు, భద్రతా బలగాల ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే.

# ఐపీఎల్ ఫ్రాంఛైజీలకు భారీ షాక్!..

ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. ఆ జట్టు స్టార్ బౌలర్, ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ 2025 2025)లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు తెలుస్తోంది. కాగా భారత్- పాకిస్తాన్ ) మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో క్యాష్ రిచ్ లీగ్‌ను తాత్కాలికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే.

### అలిసా హేలీతో కలిసి

ఈ క్రమంలో కొంతమంది విదేశీ ఆటగాళ్లు స్వదేశాలకు తిరిగి వెళ్లిపోయారు. ఇందులో స్టార్క్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. తన భార్య అలిసా హేలీతో కలిసి ఈ పేస్ బౌలర్ సిడ్నీకి చేరుకున్నాడు. అయితే, అక్కడి స్థానిక మీడియాతో మాట్లాడేందుకు అతడు నిరాకరించాడు.

### భారత్‌కు తిరిగి వెళ్లడు!

ఈ నేపథ్యంలో స్టార్క్ మేనేజర్ స్పందిస్తూ.. ఐపీఎల్-2025 పునః ప్రారంభమైనా స్టార్క్ భారత్‌కు తిరిగి వెళ్లే అవకాశం లేదని ఆస్ట్రేలియా నైన్ న్యూస్‌కు తెలిపాడు. దీంతో మిగిలిన మ్యాచ్‌లలో ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్క్ సేవలను కోల్పోనున్నట్లు తెలుస్తోంది.

### వారు కూడా దూరమే..!

ఇక మెల్‌బోర్న్ వార్తా పత్రిక 'ది ఏజ్' కథనం ప్రకారం.. ఒకవేళ తమ ఆటగాళ్లు తిరిగి ఇండియాకు వెళ్లవద్దని నిర్ణయించుకుంటే.. క్రికెట్ ఆస్ట్రేలియా (%జూూ%) వారికి పూర్తి మద్దతుగా ఉండనుంది. కాగా స్టార్క్‌తో పాటు ఆసీస్ కెప్టెన్, సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్లు ప్యాట్ కమిన్స్, ట్రవిస్ హెడ్ కూడా తిరిగి భారత్ రాకపోవచ్చు.

### ఫైనల్ ఆడాలి

ఇప్పటికే సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా నిష్క్రమించింది. మరోవైపు.. మే 16 నుంచి ఐపీఎల్-2025 తిరిగి మొదలైనా.. మే 30న ముగుస్తుందనే వార్తలు వస్తున్నాయి. అయితే, జూన్ 11 నుంచే ఆస్ట్రేలియా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్-2025 ఫైనల్ ఆడాల్సి ఉంది. ఇంగ్లండ్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగే ఈ మెగా మ్యాచ్‌కు ఆటగాళ్లు ముమ్మరంగా ప్రాక్టీస్ చేయాల్సి ఉంటుంది. ఇలాంటి తరుణంలో భారత్‌కు వెళ్లి వచ్చి.. వెంటనే మళ్లీ ఈ మ్యాచ్‌కు సిద్ధం కావడం కాస్త కష్టంగా మారుతంది. ఈ నేపథ్యంలో కమిన్స్, హెడ్‌లతో పాటు స్టార్క్ కూడా స్వదేశంలోనే ఉండిపోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. మరోవైపు.. న్యూజిలాండ్ క్రికెటర్లు కూడా ఇప్పటికే స్వదేశానికి చేరుకోగా.. సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు మాత్రం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. మే 25 వరకు నిరభ్యంతర పత్రాల గడువు ఉంది.. కాబట్టి ఆ తర్వాతే ఆటగాళ్లను తిరిగి రమ్మని ఆదేశించే అవకాశం ఉంది.



### రూ. 11.75 కోట్ల భారీ ధరకు

కాగా.. ఐపీఎల్-2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ మిచెల్ స్టార్క్‌ను రూ. 11.75 కోట్ల భారీ ధరకు సొంతం చేసుకుంది. ఇప్పటికి అతడు 14 వికెట్లు పడగొట్టాడు. ఢిల్లీ తరఫున ఈ సీజన్‌లో టాప్ వికెట్ టేకర్‌గా ఉన్నాడు. మరోవైపు.. ఢిల్లీ పదకొండు మ్యాచ్‌లు పూర్తి చేసుకుని ఆరు గెలిచి పట్టికలో ఐదో స్థానంలో ఉంది. కాగా పంజాబ్ కింగ్స్‌తో గురువారం నాటి ఢిల్లీ మ్యాచ్ ఉద్రిక్తతల కారణంగా అర్ధంతరంగా ఆగిపోయిన విషయం తెలిసిందే.

## విరాట్ కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ తర్వాత

# భారత టెస్ట్ జట్టు ప్లేయింగ్ అంచనా!

భారత క్రికెట్ అభిమానులకు డిజప్పాయింట్ చేస్తూ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పిన విషయాన్ని తన సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించాడు. ఇది ఊహించినదే అయినప్పటికీ, భారత క్రికెట్‌కు ఇది ఒక పెద్ద లోటే. ఈ మధ్యనే రోహిత్ శర్మ కూడా టెస్ట్‌లకు గుడ్‌బై చెప్పగా, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మధ్యలో రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో ప్రారంభమయ్యే ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో భారత జట్టు ఎలా ఉండబోతుందో చూద్దాం. ఇది నూతన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌కు ఆరంభం కూడా. దీంతో రాబోవు రోజుల్లో టీమిండియాకు ప్లేయింగ్ ఎలెవెన్ గురించి అంచనా మొదలైంది. రోహిత్, విరాట్ కోహ్లీ తర్వాత భారత జట్టు తుది ఎంపిక యషస్వి జైస్వాల్ ఇటీవలి ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో రెండు డబుల్ సెంచరీలు, మూడు అర్ధ శతకాలు సాధించిన జైస్వాల్ ఓపెనర్‌గా దాదాపుగా ఖాయం. 2. కె.ఎల్. రాహుల్ ఆస్ట్రేలియాలోని పర్త్ టెస్ట్‌లో జైస్వాల్‌తో కలిసి 201 పరుగుల భాగస్వామ్యం అందించి జట్టుకు విజయ బాట పట్టించాడు. ఇంగ్లాండ్‌లో సెంచరీ చేసిన అనుభవం కూడా ఉంది. నంబర్ 3 స్థానం కోసం ఉత్తమ ఎంపిక. కెప్టెన్‌గా అవకాశం రావొచ్చు. గబ్బా టెస్ట్‌లో చేసిన 91 పరుగులు ఇప్పటికీ గుర్తుంటాయి . అజింక్య రహానే / కరుణ్ నాయర్ ఇంగ్లాండ్‌లో ఎక్కువ అనుభవం ఉన్న రహానే లేదా ఇటీవల విజయ్ హజారే ట్రోఫీలో అద్భుత ప్రదర్శన చేసిన కరుణ్ నాయర్‌కి అవకాశం ఉండొచ్చు. 5. రిషభ్ పంత్ - వికెట్ కీపర్):ఇంగ్లాండ్‌లో రెండు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు చేసిన అనుభవం ఉన్న పంత్, లోయర్ మిడిల్ ఆర్డర్‌లో కీలకంగా మారతాడు.

బౌలింగ్ ఎంపికలు:

6. నితీష్ కుమార్ రెడ్డి టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్‌గా కూడా ఆడగల ఈ యువ ఆటగాడు, మధ్య మాధ్యం పేస్‌తో ఇంగ్లాండ్‌లో ప్రధాన ఆయుధంగా మారొచ్చు. 7. రవీంద్ర జడేజా : ఇంగ్లాండ్‌లో సెంచరీ చేయడం, మంచి బ్యాటింగ్ నైపుణ్యం ఉండటం వల్ల జడేజా కీలక పాత్ర పోషించవచ్చు. బౌలింగ్‌లో తన సగటు మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. 8. ప్రసిద్ధ్ క్రిష్ణా వికెట్లు తీయగల శక్తి ఉన్న ప్రసిద్ధ్ ఈసారి విదేశీ టెస్ట్ సిరీస్‌లో ఔట్‌స్టాండింగ్ ప్రదర్శన ఇవ్వవచ్చు. 9. మహ్మద్ సిరాజ్ 2021లో ఇంగ్లాండ్‌లో 23 వికెట్లు తీయడంతో తన ప్రభావాన్ని ఇప్పటికే చూపించాడు. లైన్, లెంగ్త్ కంట్రోల్‌తో పనిచేసే ఓ హార్డ్ వర్కింగ్ బౌలర్. 10. జస్‌ప్రీత్ బుమ్రా: ఆరోగ్యంగా ఉంటే బుమ్రా అనేది టీమ్‌కు బ్రహ్మాస్త్రం. స్వింగ్, సీమ్‌తో ఎవరినైనా కష్టపెడగల శక్తి ఉన్న ప్రధాన బౌలర్. 11. ఆకాశ్ దీప్ ఇటీవల ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌కు వ్యతిరేకంగా మంచి లైన్, లెంగ్త్‌తో ప్రభావం చూపించిన ఆకాశ్ దీప్, మరో అవకాశం కోసం సిద్ధంగా ఉన్నాడు. ఈ జట్టుతో భారత్ టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతోంది. కోహ్లీ, రోహిత్, అశ్విన్ లాంటి దిగ్గజాల రిటైర్మెంట్ తర్వాత యువతకు అవకాశాల వేదిక ఇది.



## కింగ్ రిటైర్మెంట్ తరువాత టెస్ట్ ల్లో

# టీమిండియాకు అతడి అవసరముంది..



విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పిన నేపథ్యంలో, భారత జట్టు యొక్క ప్లేయింగ్‌లో అనేక మార్పులు అవసరం కావొచ్చు. కోహ్లీ





సంవత్సరాలుగా భారత బ్యాటింగ్ క్రమంలో స్థిరంగా నిలిచిన నంబర్ 4 స్థానాన్ని భర్తీ చేయడం సులభం కాదు. ఈ కీలక స్థానానికి ఒక సమర్థులైన బ్యాట్స్‌మన్‌ను తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఇంగ్లాండ్ టూర్ కోసం అజింక్య రహానెను తిరిగి తీసుకోవాలా? అనే ప్రశ్న ఇప్పుడు అందరిలో వస్తోందిజ ఇది ఒక తాత్కాలిక నిర్ణయంగా భావిస్తే, అజింక్య రహానె సరైన ఎంపిక అవుతాడు. ఇటీవల ఇండియా రహానెను పక్కన పెట్టినప్పటికీ, కోహ్లీ, రోహిత్ శర్మ లేని సమయంలో రహానెను మళ్లీ పిలిపించాలనే ఆలోచన వాస్తవంగా ఉంది. 2025లో మంచి ఫామ్ చూపిస్తున్న రహానె, ముంబై తరపున రెడ్ బాల్ క్రికెట్‌లో నిరంతరం ఆడుతున్నాడు. ఇంగ్లాండ్ పిచ్‌లు బ్యాటింగ్‌కు కష్టంగా మారలేదన్న దృష్టిలో, అతను పరిస్థితులకు తగినట్టుగా తగిన అనుభవంతో తేలికగా మ్యాచ్‌ను చక్కదిద్దగలడు. అతనికి ఇంగ్లాండ్‌లో టెస్ట్ ఆడిన అనుభవం ఉంది. 31 ఇన్నింగ్స్‌లలో 864 పరుగులు, సగటు 28.80 ఒక సెంచరీ, ఆరు అర్ధ శతకాలు ఉన్నాయి. అంతే కాదు విదేశాల్లో రహానే రికార్డు అద్భుతంగా ఉంది. ఫాస్ట్ బౌలింగ్ స్పిన్ అనే తేడా లేకుండా చక్కగా ఆడగలడు. ఒకనొక సమయంలో విరాట్ కోహ్లీ, పుజారా, రహానే టీమిండియాను టెస్టుల్లో మంచి స్థితిలో నిలిపారు. వారి బ్యాటింగ్ తోనే టీమిండియా టెస్టుల్లో సత్తా చాటింది.

తాజా కెప్టెన్‌కు తాత్కాలిక మద్దతుగా రహానె పాత్ర

రహానె కేవలం బ్యాట్స్‌మన్‌గానే కాకుండా, తన అనుభవంతో కొత్త కెప్టెన్‌కు తగిన సలహాలు ఇవ్వగలడు. అతను గతంలో విదేశీ టూర్‌లలో భారత జట్టుకు నాయకత్వం వహించాడు, భారత టెస్ట్ జట్టు డైనమిక్స్‌ను బాగా అర్థం చేసుకున్నవాడు. అతని శాంతమైన స్వభావం, నాయకత్వ నైపుణ్యం యంగ్ టీమ్‌కు అవసరం. ప్రస్తుతం ముంబై జట్టు కెప్టెన్‌గా కొనసాగుతున్న రహానె, యువ ఆటగాళ్లను నడిపించగలడని నమ్మకముంది. అంతే కాదు రహానే టీమ్ లో ఉండటంతో యువతరంతో కలిసి పోవడంతో పాటు వారికి అండగా నిలుస్తాడు. రహానేను ఎంచుకోవడం సెలెక్టర్లపై ఆధారపడి ఉంది. తాత్కాలికంగా స్థిరత కోసం అనుభవాన్ని తీసుకురావాలా? లేదా భవిష్యత్‌పై దృష్టి పెట్టాలా? రహానెను పిలిపించకపోయినా ఆశ్చర్యం కాదు. కానీ పిలవాలన్న ఆలోచన మాత్రం వారిని వేధించకమానదు. మొత్తంగా చెప్పాలంటే, కోహ్లీ లేని సమయంలో రహానె వంటి అనుభవజ్ఞుడి సాయం భారత జట్టుకు ఉపయోగపడే అవకాశముంది. కాని ఇప్పుడు బీసీసీఐ ముందు మరో ఆప్షన్ లేదు.

## కోహ్లీ రిటైర్మెంట్ వెనుక కారణాలు ఇవేనా?



టీమిండియా దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి క్రికెట్ లోకానికి ఊహించని షాక్ ఇచ్చాడు. 14 ఏళ్ల పాటు టెస్టు క్రికెట్ ఆడటం గర్వంగా ఉందని చెబుతూ.. సల్లాగా ఒక సోషల్ మీడియా పోస్ట్‌తో అభిమానులను శోకసంద్రంలో ముంచేశాడు. ఇప్పటికీ ఇండియన్ టీమ్‌లో ఫిట్‌నెస్ విషయంలో నంబర్ వన్‌గా ఉన్న కోహ్లీ ఎందుకు రిటైర్మెంట్ ఇచ్చాడా అని క్రికెట్ అభిమానులు బాధపడుతున్నారు. రెండు రోజుల క్రితమే కోహ్లీ రిటైర్మెంట్‌పై లీకులు వచ్చాయి. నేను రిటైర్ అవుతాను అని కోహ్లీ బీసీసీఐకి చెప్పినట్లు, అందుకు బీసీసీఐ లేదు లేదు మరోసారి ఆలోచించు.. నువ్వు టీమ్‌లో ఉండాలని చెప్పినట్లు గుప్పుమన్నాయి. అవి నిజం కావొద్దని కోహ్లీ ఫ్యాన్స్ అంతా ప్రార్థనలు చేశారు. కానీ, చివరికి అదే నిజమైంది. విరాట్ కోహ్లీ టెస్టులుకు రిటైర్మెంట్ ప్రకటించేశాడు. ఈజీగా ఇంకో నాలుగైదేళ్లు ఆడతాడని అనుకుంటూ ఇలా ఉన్నపళంగా గుడ్‌బై చెప్పేశాడు. నిజంగానే కోహ్లీ తానే స్వయంగా నిర్ణయం తీసుకున్నాడా? లేదా దీని వెనుక ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో క్రికెట్ అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిజానికి గౌతమ్ గంభీర్ వచ్చిన తర్వాత టీమ్ అంతా అతలాకుతలం అవుతుందని చాలా మంది ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. నిజానికి ఛాంపియన్స్ ట్రోఫీ ఒక్కటి కాకుండా కోచ్‌గా గంభీర్ ట్రాక్ రికార్డ్ ఏమంతా గొప్పగా లేదు. బీజీటీ 2024-25లో దారుణ ఓటమి, న్యూజిలాండ్‌తో స్వదేశంలో మూడు టెస్టుల్లో క్వీన్ స్వీప్, శ్రీలంకలో వన్డే సిరీస్ ఓటమి ఇలా ఫేలవంగా సాగింది. కానీ, ఛాంపియన్స్ ట్రోఫీ గెలవగానే.. గంభీర్‌లో గర్వం, జట్టు శాసించే తత్వం బాగా పెరిగిపోయిందని క్రికెట్ అభిమానుల అంటున్నారు. అందుకు కారణం.. మొన్న రోహిత్ శర్మ రిటైర్మెంట్, ఇప్పుడు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్. టీ20 వరల్డ్ కప్ 2024 తర్వాత వీరిద్దరితో పాటు జడేజా కూడా పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. యువ క్రికెటర్లకు అవకాశం ఇవ్వాలని, అలాగే టీ20 వరల్డ్ కప్ గెలిచిన మంచి సందర్భం చూసి వాళ్లు రిటైర్మెంట్ ప్రకటించారు. ఇన్ ఫ్యాక్ట్ కోహ్లీ ఇప్పటికీ టీ20ల్లోనూ అదరగొడుతున్నాడు. ఐపీఎల్ 2025లో అప్పుడే 500 ప్లస్ రన్స్ కొట్టేశాడు. చిన్న గ్రౌండ్‌లో ఏకంగా నాలుగు రన్స్ ఉరికాడు.. ఫిట్‌నెస్ ఇంకా ఫామ్ విషయంలో యువ క్రికెటర్ల కంటే బెటర్గా ఉన్నాడు. సరే టీ20 క్రికెట్ పోతే పోయింది.. టెస్టులు, వన్డేలు అన్న రోహిత్, కోహ్లీ ఆడతారు కదా అనుకున్నారు ఫ్యాన్స్. పైగా రోహిత్ నాలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉంది, కెప్టెన్సీ చేయడాన్ని ఎంజాయ్ చేస్తున్నాను, ఇంగ్లండ్‌తో రాణిస్తాను అని ప్రకటించిన కొన్ని రోజులకే రిటైర్మెంట్ ప్రకటించాడు. కనీసం ఇంకో నాలుగేళ్లు ఆడతాడు అని అనుకున్న కోహ్లీ కూడా ఇప్పుడు రిటైర్మెంట్ ప్రకటించాడు. కొన్ని రోజుల క్రితం వీళు చెప్పిందేంటి.. ఇప్పుడు జరుగుతుందేంటి..? కచ్చితంగా రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ వెనుక కోచ్ గౌతమ్ గంభీర్ హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకోండి..

## మీ నాయకుడు తిరిగి వస్తున్నాడు!



2025 సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన రజత్ పాటిదార్ గాయం కారణంగా సస్పెన్షన్‌కు ముందు కనీసం రెండు మ్యాచ్‌లు మిస్ అయ్యే అవకాశముందని అంచనా వేయబడినప్పటికీ, సస్పెన్షన్ వారం అతనికి కోలుకునే సమయాన్ని కల్పించింది. నివేదిక ప్రకారం, పాటిదార్ గాయం నుంచి బాగా కోలుకుంటున్నాడు, మిగిలిన మ్యాచ్‌లకు పూర్తిగా అందుబాటులో ఉండే అవకాశం ఎక్కువగా ఉంది. మే 3న చెన్నై సూపర్ కింగ్స్‌తో చిన్నస్వామి మైదానంలో జరిగిన మ్యాచ్‌లో అతను వేలి గాయంతో బాధపడుతూ బయటకు వెళ్లాడు. %=జదీ% వైద్య బృందం అతనికి 10 రోజుల విశ్రాంతి అవసరమని సూచించింది. ఈ నేపథ్యంలో మే 16న లీగ్ తిరిగి ప్రారంభమైతే, పాటిదార్ పూర్తిగా ఫిట్‌గా ఉండే అవకాశాలు ఉన్నాయి. అయితే, ప్లేఆఫ్‌లు సమీపిస్తున్న తరుణంలో, అలాగే భారత్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని, %=జదీ% యాజమాన్యం అతనిని త్వరగా బరిలోకి దించడంపై జాగ్రత్తగా ఉండవచ్చు. కావున, అతని గాయం పూర్తిగా తగ్గినా, జట్టుకు అతన్ని విశ్రాంతినివ్వడంపై ఆలోచించే అవకాశం ఉంది. అతను లేనప్పుడు, జితేష్ శర్మ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఇదిలా ఉంటే, ఈ సీజన్‌లో %=జదీ% 11 మ్యాచ్‌ల్లో 16 పాయింట్లు సాధించి మంచి స్థితిలో ఉంది. లీగ్ తిరిగి ప్రారంభమైన తర్వాత ప్లేఆఫ్ అర్హత దాదాపు ఖచ్చితంగా కనిపిస్తోంది, ముఖ్యంగా టోర్నమెంట్ హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వేదికలకు మారితే, %=జదీ%కి సొంత మైదాన ప్రయోజనం లభిస్తుంది. అయితే, లీగ్ రీస్టార్ట్ సమయంలో వారి విదేశీ ఆటగాళ్ల లభ్యతపై ఇంకా స్పష్టత లేదు. ముఖ్యంగా, ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ తిరిగి రాకపోవచ్చు అనే ఉన్నాయి. ఈ సీజన్‌లో 18 వికెట్లు తీసిన అతను %=జదీ%కి అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు, కాబట్టి అతని లేకపోవడం జట్టుకు పెద్ద లోటే. అందువల్ల, టోర్నమెంట్ మళ్లీ ప్రారంభమయ్యే సమయంలో %=జదీ% అన్ని దిశలలో సమతూకం సాధించడం ఎంతో కీలకం కానుంది. కెప్టెన్ పాటిదార్ ఫిట్‌నెస్ నుంచి విదేశీ ఆటగాళ్ల లభ్యత వరకు, అనేక అంశాలు సీజన్ ముగింపు పై ప్రభావం చూపనున్నాయి. రజత్ పాటిదార్ తిరిగి జట్టులోకి వస్తే, అది కి మానసికంగా కూడా బలాన్నిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. అతని నాయకత్వం, మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్ స్థిరత జట్టుకు ఎంతో అవసరం, ముఖ్యంగా ప్లేఆఫ్ దశకు చేరుకుంటున్న ఈ కీలక సమయంలో. పాటిదార్ గైర్హాజరీలో జట్టు విజయాలు సాధించినా, అతని సమర్థవంతమైన నిర్ణయాలు, మ్యాచ్ పరిస్థితులను బట్టి జట్టును నడిపించే సామర్థ్యం మిగతా ఆటగాళ్లపై మంచి ప్రభావాన్ని చూపుతుంది. ఆటలో అతని సహజమైన శాంత స్వభావం, స్థిరమైన బ్యాటింగ్ నైపుణ్యం %=జదీ%కి విజయం వైపు నడిపించే కీలక అంశాలుగా మారే అవకాశముంది.

# 16 లేదా 17 నుంచి ఐపీఎల్!

న్యూఢిల్లీ: ప్రతీ వేసవిలో మెరుపు క్రికెట్ వినోదాన్ని పంచే ఐపీఎల్‌కు ఈసారి ఉద్రిక్త పరిస్థితుల సెగ తగిలింది. భారత్, పాక్‌ల మధ్య డ్రోన్ల యుద్ధంతో లీగ్‌ను వారంపాటు వాయిదా వేశారు. ఇపుడు తాజా కాల్పుల విరమణ నేపథ్యంలో పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్న బీసీసీఐ ఐపీఎల్ పునఃప్రారంభానికి ఏర్పాట్లు చేస్తోంది. ఈ వారాంతంలోనే ఆటను తిరిగి ప్రారంభించాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ నెల 16 లేదంటే 17 నుంచి ఐపీఎల్ మళ్లీ మొదలవనుంది. ఫైనల్ వేదికను కోల్‌కతా నుంచి అహ్మదాబాద్‌కు మార్చే యోచనలో బీసీసీఐ ఉంది. ఈ మార్పునకు వర్ష సూచనే కారణమని తెలిసింది. ఆటగాళ్ల సంసిద్ధత, విదేశీ ఆటగాళ్లను వెంటనే రప్పించే ఏర్పాట్లను వెంటనే పూర్తిచేయాలని రేపటికల్లా ఫ్రాంచైజీలన్నీ రెడీగా ఉండాలని బీసీసీఐ సూచించింది.

### అన్నీ డబుల్ హెడర్‌లేనా?

ఈ నెలాఖరుకల్లా ఐపీఎల్‌ను పూర్తిచేయాలని పట్టుదలతో ఉన్న లీగ్ పాలకమండలి మిగతా లీగ్ మ్యాచ్‌ల్ని డబుల్ హెడర్ (రోజూ రెండు మ్యాచ్‌ల చొప్పున)లుగా నిర్వహించే ప్రణాళికతో ఉంది.

### హైదరాబాద్‌లోనే ఆ రెండు ప్లే ఆఫ్స్



హైదరాబాద్ అభిమానులకు ఎలాంటి నిరాశలేకుండా ముందనుకున్న షెడ్యూల్ ప్రకారమే రెండు 'ప్లేఆఫ్స్' మ్యాచ్‌లు ఉప్పల్ స్టేడియంలోనే జరుగుతాయని ఐపీఎల్ వర్గాలు తెలిపాయి. తేదీలు మారినా... తొలి క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌లు హైదరాబాద్‌లోనే నిర్వహిస్తారు. అయితే రెండో క్వాలిఫయర్ సహా ఫైనల్ పోరుకు వేదికైన కోల్‌కతాలోనే వాతావరణ సమస్యలు ఎదురవుతాయని తెలిసింది. ఈ నేపథ్యంలో విజేతను తేల్చే మ్యాచ్‌కు వర్షం అడ్డులేకుండా ఉండేలా అహ్మదాబాద్‌ను ఫైనల్ వేదికగా ఖరారు చేసే అవకాశముంది. మొత్తానికి సోమవారం షెడ్యూల్‌పై కసరత్తు పూర్తి చేస్తారని ఐపీఎల్ వర్గాలు తెలిపాయి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710